# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాత వార్త

బుధవారం 15, ఫిబ్రవరి 2023 16 పేజీలు


## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



ఇంటింటికి మోటార్ సైకిల్‌పై స్వయంగా వెళ్ళి అందజేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రెండు రోజుల పాటు 202 చెక్కులకు గాను రూ. 2కోట్లు విలువైన చెక్కులు పంపిణీ

తొలిరోజు 98 చెక్కులకు గాను రూ. 98లక్షలు పంపిణీ

16లో...



### కేసీఆర్‌కు ప్రజలే సరైన..

# బుద్ధి చెప్తుతారు

### రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కాంగ్రెస్ హయాంలోనే అనేక సంక్షేమ పథకాల రూపకల్పన

బోడు గుండుమీద జుట్టు రాదు.. తెలంగాణలో బిజేపీ గెలవదు

ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు కేటాయిస్తాం

రూ.500లకే గ్యాస్ సరఫరా చేస్తాం

రైతు సమస్యలు చూసి చలించిపోయా : టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి

భద్రాచలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట : భట్టి విక్రమార్క

మాలో విభేధాలు లేవు, మేమంతా ఒక్కటే : హనుమంతరావు

భద్రాచలం, ప్రభాతవార్త :

దేశాన్ని విభజించు పాలించు అనే విధానాన్ని బిజేపీ పాలన సాగుతుందని, దేశ సమగ్రతను కాపాడేందుకు రాహూల్‌గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 150 రోజుల 4వేల కిలోమీటర్లు భారత్‌జోడో పాదయాత్ర చేశారని అన్నారు. ఈ దేశం కోసం మహాత్మగాంధీ వారసుడిగా ఇందిరాగాంధీ మనవడుగా రాహూల్‌గాంధీ కొడుకుగా 140 కోట్ల ప్రజల పక్షాన సమస్యలను పరిష్కరించడానికి కొనసాగించిన పాదయాత్రలో పేదవాడి కన్నీటి బొట్టును ఏ విధంగా తుడవాలి, దేశ సమైఖ్యతను ఏ విధంగా కాపాడాలి అనే అనేక విషయాలపై అవగాహన పెంపొందించుకుని బిజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి నడుం కట్టిన రాహూల్‌గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్లికార్జున్‌ఖర్గే సూచనల మేరకు మొదలు పెట్టిన ఈ పాదయాత్ర మొదలు పెట్టానని మంగళవారం భద్రాచలం అంబేద్కర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో

2లో...



# నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

మూడు దశల్లో పరీక్షల నిర్వహణ

సీఎస్, డివో, ఎగ్జామినర్స్ నియామకం

పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు చర్యలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఈ ఏడాది మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు, రెండవ విడత 21 నుండి 25 వరకు, మూడవ విడత 26 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ఏ దశలో నిర్వహించాలో అధికారులు ముందుగానే నిర్ణయించి ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 2న పూర్తి అవగానే థియరీ పరీక్షలు మార్చి 15 నుండి ప్రారంభం కానున్నాయి.

2లో..



- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హాజరుకానున్న 9379 మంది విద్యార్థులు

- అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా వ్యాప్తంగా 61 కేంద్రాలను ఏర్పాటు : జిల్లా ఇటర్మీడియట్ అధికారి సులోచనరాణి

16లో...



16లో...

## నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



9లో...

## మంచి దృక్పథమే విజయానికి సోపానం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి

# కేసిఆర్‌కు ప్రజలే సరైన బుద్ధి చెపుతారు

(మొదటి పేజీ తరువాయి..)

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా గోదావరి పరివాహక ప్రాంతం శ్రీరామ చంద్రుడు నడియాడిన భద్రాచలంలో శ్రీరామచంద్రుడి వద్దకు 2014లో వచ్చి రూ.100 కోట్లుతో రామాలయాన్ని అభివృద్ధి ఇస్తానని,టెంపుల్ సిటీగా మారుస్తానని మాట ఇచ్చిన కేసిఆర్ సాక్షాత్తు ఆ భగవంతుడిని మాయ చేశాడంటే ఇతనిని ఏమి అనాలని, అబద్ధాల కోరుగా వర్ణించారు. రాముడికి ఇచ్చిన మాటనే తప్పినోడు బాగుపడతాడా .. ఈ ప్రాంత ప్రజల ఉసురు తగులుతుందని అన్నారు. పినపాక నియోజకవర్గ రైతుల కష్టాలు చూసి చలించిపోయానని, సీతారాంసాగర్ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయిన రైతులకు నేటికి నష్టపరిహారం ఇవ్వలేదని, వరదల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు పాడైపోతే నేటి వరకు మరమ్మత్తులు చేయలేని కేసిఆర్ రైతు పక్షపాతి అని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రెండు సార్లు కాంగ్రెస్ గుర్తుపై గెలిపించి అసెంబ్లీకు పంపితే అమ్ముడుపోయి పార్టీకే ద్రోహం చేసిన పినపాక ఎమ్మెల్యేను రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతు కూలీలతో మాట్లాడితే రోజంతా కష్టపడితే రూ.200ల కూలీ వస్తుందని, ఒక నూనె ప్యాకెట్‌కు సరిపోతుందని ఒక మహిళ వాపోయ్యిందని, అదేవిధంగా పక్కనే ఉన్న రైతు కూలీని అడగగా నాడు .. రూ.60లు ఉండే క్వార్టర్ మందు నేడు రూ.200లకు పెంచారని, వచ్చిన కూలీ డబ్బులు మందుకే సరిపోతుందని తెలియజేయడం కేసిఆర్ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. భారత దేశాన్ని ఏలుతానన్న కేసిఆర్ తెలంగాణను సారా తెలంగాణగా మార్చినట్లే భారతదేశాన్ని కూడా బార్‌ల దేశంగా మార్చేస్తాడని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 10 శాతం ఉన్న కేసిఆర్ బంధువులు, అనుచరులు, రూ.23లక్షల కోట్ల దోపిడికి పాల్పడితే 90 శాతం తెలంగాణ ప్రజలు ఇతని దోపిడికి గురయ్యారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర సందర్భంగా వరంగల్ సభలో చేసిన డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, కౌలు రైతులకు, కూలీలకు రూ.15వేల ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. అదేవిధంగా బిసీ విద్యార్థులకు ఫీజ్ రివర్స్మెంట్ కింద రూ.5వేల కోట్ల కేటాయిస్తామని, ఆరోగ్య శ్రీకు ఉన్న బకాయిలు రూ.800ల కోట్లు తీర్చి పేదవాడికి వైద్యాన్ని చేరువచేస్తామని అన్నారు. రూ.500లకే గ్యాస్ సరఫరా చేస్తామని, అన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో .. ఎప్పుడు పోతుందో తెలియదని, భద్రాచలం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళు ఉన్న చోటనే ఓట్లు అడుగుతామని, డబుల్‌బెడ్‌రూంలు ఉన్న చోట మేము ఓట్లు అడగమని కేసిఆర్‌కు సవాల్ విసిరారు. ప్రభుత్వ ఏర్పాటు గ్రౌండ్‌లో కాంగ్రెస్ లేదని, బిజేపీ పిచ్చికూతలు కూస్తున్నారు .. భద్రాచలంలో అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన సభకు వచ్చి చూడండి కాంగ్రెస్ సత్తా ఏంటో తెలుస్తుందని బిజేపీని ఉద్దేశించి సవాల్ విసిరారు. బోడి గుండుపై జుట్టు వచ్చేది లేదు .. తెలంగాణలో బిజేపీ గెలిచేది లేదు .. అని బిజేపీని ఉద్దేశించి మాట్లాడారు. పోడు భూములకు అటవీ హక్కు చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్‌నే అని, అమలు చేసింది కాంగ్రెస్‌నే అని, ఆనాడు మూడు లక్షల ఎకరాల పోడు భూముల పట్టాలు ఇచ్చి గిరిజనులను హక్కున చేర్చుకున్నదని కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూలీల బాధలను గుర్తించి మహాత్మగాంధీ ఉపాధి జాతీయ హామీ పథకం తీసుకొచ్చి ప్రతి పేదవాడికి సంవత్సరంలో 100 రోజుల పని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భద్రాచలానికి బ్రిడ్జి కట్టింది కాంగ్రెస్ .. ఆసుపత్రి కట్టింది కాంగ్రెస్ .. డిగ్రీ కళాశాల కట్టింది కాంగ్రెస్ .. లక్షల రూపాయలతో మంచినీటి వసతి కల్పించింది కాంగ్రెస్ .. అని ఇలా చెప్పుకుంటూ పోతే



ఇంతవరకు భద్రాచలానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసింది తప్పా .. ఈ కేసిఆర్ ప్రభుత్వంలో చేసింది శూన్యమని అన్నారు. భద్రాచలం కాంగ్రెస్ అడ్డా అని, ఇక్కడ ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని అన్నారు.

అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క భద్రాచలం ఎప్పుడూ కాంగ్రెస్‌కు కంచుకోటనే అని, గిరిజనులు ఆత్మగౌరవంతో బ్రతకాలని అటవీ హక్కుల చట్టం తెచ్చింది కాంగ్రెస్‌నేనని, దశాబ్ద కాలంగా నీళ్ళ రాలేదు ... నియామకాలు జరగలేదని, లక్షల కోట్లు సంపద ఆవిరైపోయిందని, పాలకులు విశాల దృక్పథంతో పరిపాలన చేయాలన్న సూక్తిని ఇప్పటి ప్రభుత్వం విస్మరించిందని, అధికారంలోకి వస్తే మూడు ఎకరాల భూమిని పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తామన్న హామీని విస్మరించి, గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో పంపిణీ చేసిన రూ.24 లక్షల ఎకరాల భూములను పేదల నుండి బలవంతంగా వెనక్కి తీసుకొని రియల్ వ్యాపారం చేసుకుంటున్న టిఆర్ఎస్ సర్కారుకు బుద్ధి చెప్పాలని అన్నారు.రాష్ట్ర విభజన బిల్లులో భద్రాచలం జిల్లాకు సంబంధించిన ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం కాకుండా ఆనాడు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతలం సమిష్టిగా ఢిల్లీకి వెళ్ళి సోనియమ్మ, ఆనాటి కేంద్ర హోంశాఖ అధికారులను కలిసి విలీనం కాకుండా చూశామన్నారు. నీళ్ళు నిధులు నియమాకాలు ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన భద్రాచలం జిల్లాలోని ఏడు మండలాల పరిధిలోని రెండు లక్షల ఎకరాలు అమాయకులైన గిరిజనులను ఏపీలో విలీనం చేసినప్పుడు శాసనసభలో కాంగ్రెస్ సభ్యులుగా ఎండగట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం దొంగచాటుగా ప్రత్యేక ఆర్టికల్ తీసుకు వచ్చి ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసినప్పుడు టిఆర్ఎస్ సర్కారు ప్రేక్షక పాత్ర వహించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు కలిసి కట్టుగా పోరాడాలని, ఏడు మండలాలు బిల్లులో పెట్టకపోయినా దొంగచాటుగా బిజేపీ ఆర్డినేన్స్ ఇచ్చిందని, ఉన్న భద్రాచలాన్ని కూడా కేసిఆర్ మూడు ముక్కలు చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.

అనంతరం మాజీ పీసీసీ అద్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం కేవలం కేసిఆర్ వల్లనే రాలేదని, తెలంగాణ తెచ్చింది మేము అని, ఇచ్చింది మేము అని, ఈ జనాన్ని చూస్తుంటే నాకు సంతోషంగా ఉందని, మార్పు వచ్చినట్లు కనిపిస్తందని, దేశంలోనే నెంబర్ వన్ అంటున్న కేసిఆర్ .. వైన్‌షాపులు పెంచడంలో నెంబర్ వన్ అయ్యారని, నల్ల ధనం వెనక్కి తెస్తామన్న మోదీ రూ.2వేల నోట్లు తెచ్చి మరింత పెరిగేలా చేశారని అన్నారు. హాంగ్ వస్తుందని చెప్పి కోమటిరెడ్డి కార్యకర్తలను గందరగోళంలోకి నెడుతున్నారని, ఇలాంటి తప్పుడు స్టేట్మెంట్లు







ఇచ్చి కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయోదని అన్నారు. వీలైతే మేమున్నామని ధైర్యం చెప్పండని, మాలో విభేదాలు లేవు .. అందరం కలిసే ఉన్నాం .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ టీపీసీసీ అధ్యక్షుడు హనుమంతరావు, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్యా దళ్‌సింగ్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభం కావడంతో సిలబస్‌ను సకాలంలో పూర్తి చేశారు. పరీక్షల సీజన్ ప్రారంభమైంది. విద్యార్థులు కూడా చదువులో నిమగ్నమై పరీక్షలు రాసేందుకు సమాయాత్తమయ్యారు. ముందుగా ఇంటర్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నందున సైన్స్ సబ్జెక్టుల లెక్చరర్లు విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ప్రాక్టికల్స్ పరీక్షల్లో ప్రయోగాలు ఎలా చేయాలో లెక్చరర్లు చేసి చూపించారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నెల 15 నుండి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం సైన్స్, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. సీఎస్, డీవో, డీఈసి సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎగ్జామినర్స్‌ను నియమించారు. ఎగ్జామినర్స్ ఏ ఏ పరీక్షా కేంద్రాలకు వెళ్లి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనరల్ విద్యార్థులకు భౌతిక, రసాయన, వృక్ష, జంతుశాస్త్రాలకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర వ్వహించనున్నారు. వృత్తి విద్యా కోర్సులైన ఎసిపి, ఈటి, ఏఈటి, ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఓఎ కోర్సుల విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రోజు రెండు పూటలా ప్రాక్టికల్ పరీక్షలు నిర వ్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రారంభానికి అర గంట ముందు ఎగ్జామినర్స్‌కు ఓటిపి వస్తుంది. అనంతరం వారు ఇంటర్ పరీక్షల విభాగం లాగిన్ నుండి ప్రశ్నాపత్రాలను డౌన్‌లోడ్ చేసుకుని ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎంపిసి, బైపిసి విద్యార్థుల ప్రశ్నాపత్రం 30 మార్కులకు ఇస్తారు. వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల ప్రశ్నాపత్రం 50 మార్కులకు ఉంటుంది. ఉదయం పూట పరీక్ష పూర్తవగానే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు వచ్చిన మార్కులను వెంటనే ఇంటర్ పరీక్షల విభాగానికి ఆన్‌లైన్‌లో పోస్టు చేయాల్సి ఉంటుంది. సెకండ్ సెషన్‌లో కూడా పరీక్ష పూర్తవగానే వెంటనే మార్కులను ఆన్‌లైన్‌లో పోస్టు చేయాలి. పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఈ నెల 13న డిఐఈవో కార్యాలయాల్లో సీఎస్, డీవో, డీఈసీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్ సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు. పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన నియమ నిబంధనలు తెలియజేశారు. ఈ ఏడాది మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు, రెండవ విడత 21 నుండి 25 వరకు, మూడవ విడత 26 నుండి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ఏ దశలో నిర వ్వహించాలో అధికారులు ముందుగానే నిర్ణయించి ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశాలు జారీ చేశారు. సదరు ఆదేశాల మేరకు పరీక్షలను నిర్వహించాల్సి ఉంటుంది. ఎలాంటి అవతవకలకు పాల్పడినా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 2న పూర్తి అవగానే థియరీ పరీక్షలు మార్చి 15 నుండి ప్రారంభం కానునా న్నయి.

# సులానగర్ వైద్యశాలలో మహిళ మృతి

## -వైద్యసిబ్బంది నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u> మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాంతులు, ఆయాసం,విరోచనాలతో చేరిన మహిళ చికిత్స పొందుతు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెగళ్లపాడు



పంచాయతీ దుబ్బతండా గ్రామంకు చెందిన భూక్య మిరియాలి(67) వాంతులతో బాధపడుతూ బంధువుల సాయంతో ఉదయం ఆసుపత్రికి వచ్చింది. రాత్రి డ్యూటిలో ఉన్న సిబ్బంది ఆమేను పరిశీలించి ఆడ్మిట్ చేశారు.



ఆసుపత్రికి విధులకు వచ్చిన ప్రధాన వైద్యాధికారి దినేష్ ఆమేను పరిశీలించి అవసరమైన పరిక్షలు నిర్వహించారు. దీంతో ఆమేకు టైఫాయిడ్ జ్వయం సోకినట్లు నిర్ధారణ అయ్యింది. మహిళను ఆసుపత్రిలో అడ్మిట్ చేసి చికిత్స అందించారు.చికిత్స పొందుతున్న మహిళ ఒక్కసారిగా పల్స్ పడిపోయి మృతి చెందింది.దీంతో బంధువులు వైద్య సిబ్బంది సరైన వైద్యం అందించకనే, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలనే మృతి చెందిందని ఆసుపత్రిలో ఆందోళన చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**వైద్యాధికారి వివరణ:**

భూక్య మిరియాలికి తమ పరిధిలో ఉన్నంత వరకు అన్ని వైద్యపరీక్షలు చేశామని,




వైద్య పరీక్షలో వాంతులు, టైఫాయిడ్‌గా ఉపిరితీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని నిర్ధారణ అయిన వెంటనే చికిత్స అందించామని,మరికొన్ని పరీక్షలు అవసరమని వాటి కోసం కొత్తగూడెం ఆసుపత్రికి రిఫర్ చేశామని కాని బంధువులు ఆమేను తీసుకువెళ్లలేదని వైద్యాధికారి తెలిపారు. తాము వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించ లేదని సడన్ కార్డియాక్ అరెస్టుతో మహిళ మృతి చెందినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి అవరణంలో ఆందోళన చేస్తున్న బంధువుల వద్దకు టేకులపల్లి ఎస్సై రమణరెడ్డి చేరుకుని వారితో చర్చించి ఆందోళనను విరమింపజేశారు. దీంతో మృతురాలి బంధులువు మృతదేహన్ని తీసుకొని వెళ్లిపోయారు.

# వైరా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాము: ఎమ్మెల్యే

## స్థలాన్ని పరిశీలించి కేటాయించిన తహశీల్దార్ అరుణ

<u>వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:</u> గత 6 రోజులుగా ఇళ్ళ స్థలాల కోసం దీక్షలు ఆందోళనలు చేస్తున్న శిబిరానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, తహశీల్దార్ అరుణ, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి రిలే నిరహార దీక్షల శిబిరాన్ని సందర్శించి ఇళ్ళ స్థలాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతేగాక వైరాలో ఉన్న ప్రభుత్వ భూముల్లో జర్నలిస్టుల కోసం అనువైన భూమిని కేటాయించాలని ఆదేశించారు. ఆ మేరకు వెంటనే ఆర్ఐ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ రంగంలో దించి లయన్ విద్యానగర్‌లో ఖాళీగా ఉన్న సుమారు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించుటకు ఎట్టి అడ్డంకులు లేవని చెప్పడంతో జర్నలిస్టుల బృందం కూడా అట్టి స్థలాఇన్న తీసుకోవడానికి అంగీకరించింది. ఆ మేరకు మంగళవారం సాయంత్రం దీక్ష చేస్తున్న



జర్నలిస్టులకు ఎమ్మెల్యే నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. జర్నలిస్టులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, దిశా జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్‌లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, వైరా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, సీనియర్ జర్నలిస్టులు వార్త కొత్తా వెంకటేశ్వరరావు, ఆంధ్రజ్యోతి మేడా సూర్యప్రసాద్, ప్రజాపక్షం పులి కృష్ణార్జున్‌రావు, సూర్య అతావుల్లా, దిశా మేడా సంపత్, ఎన్‌టివి ఎక్కిరాల శ్రీనివాసరావు, భూక్యా శ్రీనివాసరావు, నందిగామ మనోహర్, ఐ న్యూస్ గద్వాల రవి, టివి9 ఏపూరి రాజారావు, డి.శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్‌రావు, ఆది శ్రీకాంత్, వసంతరావు, ఎం.వినోద్, గోవింద్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# లాల్యాతండాలో గ్రామీణ పేదల సంఘం నాయకులు బద్వా సంతాప సభ

<u>. కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :</u> గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు నూకల మల్లయ్య అధ్యక్షతన బానోత్ బద్యా సంతాప సభ జరిగింది. సభలో ముఖ్య అతిథిగా రాష్ట్రప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకట్రాది మాట్లాడుతూ... కామేపల్లి మండలం అడవిమద్దులపల్లిలో జన్మించిన బద్యా చదువు రాకపోయినా తను నమ్మిన సిద్దాంతాన్ని ఆచరిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతూ అంచెలంచెలుగా ఎదిగి పేద ప్రజల మన్ననలను పొందిన నాయకుడనీ అన్నారు. భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లేనినిస్టు) యుసీసీ ఆర్ఐ (ఎంఎల్) పార్టీ, గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో బానోత్ బద్యా భూస్వామ్య వర్గాల వారికి వ్యతిరేక పోరాటాలు చేస్తూ, పోడు భూముల సాధనకై ప్రజా సమస్యలు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వ పోలీసు నిర్బంధాలు ఎదుర్కొని నిలబడి దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమల నాగిరెడ్డి





చూపిన మార్గంలో పయనుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన కమ్యూనిస్టు విప్లవ నాయకులు అని కొనియాడారు. బద్వా మరణం పార్టీకి తీరని లోటన్నారు. బద్యా అంటే అసమ్మతి వార్గలు, రివిజనిస్టులు వణుకుతారు. అంతటి ధైర్యశాలి ఆయన కొనసాగించిన బాధ్యతలు కార్యకర్తలమైన మనంభుజాన వేసుకొని కొనసాగించటమే అసలైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అద్యక్షులు పడిగ యర్రయ్య, భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్ట్ లెనినిస్ట్) యుసీసీఆర్ఐ (ఎంఎల్) పార్టీ నాయకులు దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలేబోయిన ముత్తయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బానాల లక్ష్మణాచారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య, నవోదయ కళాకారులు విప్లవగీతాలు ఆలపించారు. వందలాది కార్యకర్తలు, ప్రజలు శ్రేయోభిలాష/లు హాజరై సంతాప సభను విజయవంతం చేశారు.




# బిఆర్ఎస్‌కు కౌన్సిలర్‌లు రాజీనామా



<u>వైరా, ఫిబ్రవరి14,ప్రభాతవార్త:</u> వైరా మున్సిపాలిటీలోని ముగ్గురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి మంగళవారం సాయంత్రం రాజీనామా చేశారు. వైరా మండలం కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు బిఆరర్ఎస్ పార్టీకి తమ రాజీనామాను అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 7,8,20 వార్డుల కౌన్సిలర్లు ఫణితి ఉషారాణి, కన్నెగంటి సునీత, గుగులోతు లక్ష్మీబాయి వీరితో పాటు వైరా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.రాజశేఖర్ పార్టీకి రాజీనామా చేశారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తీరని అన్యాయం జరిగిందని, శ్రీనివాసరెడ్డికి పదవి కేటాయించకపోగా ఆయనను అనేక అనుమానాలకు గురిచేశారని వారు అన్నారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చీలికలు రాబోతున్నాయని వారు తెలిపారు. మాతో పాటుగా 100 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి హుస్సేన్, పోటు మధు, చెరుకూరు శ్రీను, వీరంశెట్టి సీతారాములు, దారా వెంకన్న, వెంకటాచారి, సరిపూడి కోటేశ్వరరావు, ఫణితి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 16 నుండి కామేపల్లిలో అఖండ హరే రామ నామ సంకీర్తన సప్తాహం





<u>కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :</u> హరే రామ నామ సంకీర్తనలు విశ్వవ్యాప్తం చేసిన అవధూతేంద్ర సరస్వతి స్వామి 28న, మందిర వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి అఖండ హరే రామ నామ సంకీర్తన సప్తహం నిర్వహిస్తున్నట్లు భక్తమండలి అద్యక్షులు గొట్టుపర్తి శివాజి మంగళవారం తెలిపారు. 16 నుండి 23వ తేదీ వరకు అఖండ హరే రామ నామం సప్తహంతో పాటు ప్రతి రోజు నగర సంకీర్తన హనుమాన్ చాలీసా పారాయణం, మహాత్ముల దివ్య ఉపన్యాసాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపన్యాసకులు రామానుజ దాసు విశ్వంభరానందస్వామి సర్వలక్ష్మీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాల్సిందిగా శివాజి విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రత్యామ్నాయం భాజపానే

<u>కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :</u> రాష్ట్రంలోని 11వేల శక్తి కేంద్రాలలో ప్రజాగోస బీజేపీ భరోసా అనే నినాదంతో కార్నర్ మీటింగ్‌లు జరుగుతున్నాయి. మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు జర్పల రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ, భద్రాద్రి జిల్లా అధికారి ప్రతినిధి గుగులోత్ రాంచందర్ నాయక్‌లు ప్రసంగించారు. టీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పాలన అబద్దాలతో, అవినీతితో కాలం గడిపి బీఆర్ఎస్‌గా మారిందే తప్పు ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. దళిత బందు, గిరిజన బందు పోడు భూముల పట్టాలు, డబుల్ బెడ్ రూంలు ఇవ్వన్నీ అమలు కాని హామీలు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, మహిళా మండల నేత జరపల శేషయ్య, ఆంగోతు బద్రు, జర్పల కృష్ణ, పెరుగు సైదులు, సందీప్, కాపర్తి వెంకటాచారి, నర్సింహారావు పాల్గొన్నారు.




## ఆనాటి మదుర స్మృతులతో ఆత్మీయ సమ్మేళనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు 1991 -1992 మధ్యకాలంలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం దుమ్ముగూడెం గ్రామంలో జరిగింది. శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవం సందర్భంగా వారందరూ కలుసుకుని తమ చిన్ననాటి అనుభవనాలను, జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ గడిపారు. అనంతరం శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో అందరూ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ హుస్సేన్అహ్మద్, మునలి రాంబాబు, బోర గండిరెడ్డి, నక్కా సత్యనారాయణ, పిలకా నాగేశ్వరరావు, ప్రవీన్, పరిమలరాజు, పీ.రెడ్డి, ప్రసాద్, నాగేశ్వరరావు, సౌజన్య, అంజలి, దుర్గాభాయ్, సుష్మా, శ్రీలక్ష్మి, రాధిక, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

-మరొక ఆత్మీయ సమ్మేళనంలో కలిసిన పూర్వ విద్యార్థులు

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1992 -193వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా దుమ్ముగూడెం గ్రామంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా వీరంతా దుమ్ముగూడెం గ్రామంలో మంగళవారం కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ప్రస్తుతం కుటుంబసభ్యుల యోగక్షేమాలను ఒక్కొక్కరూ తెలుసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మొగలపు వెంకటసూర్యనారాయణ, కొడాలి లక్ష్మీతులసి, జీడిగుంట వెంకన్నబాబు, బత్తుల శోభన్‌బాబు, శిరసాని దుర్గారావు, తోట నాగమణి, రావుల సుజాతదేవి, తమ్మన సీతామహాలక్ష్మి, మాధవి, పెద్దపూడి రవికుమార్, మండా గోపి, ధనుశెట్టి శ్రీలక్ష్మి, బొర్ర కనకలక్ష్మి, మాదిరెడ్డి శ్రీను, వాకచర్ల జ్యోతిరత్నం ,కండ్రపు లలిత, కండ్రపు రుక్మిణి, నర్సిరత్నం తదితరులు పాల్గొన్నారు.



# చల్లంగా చూడమ్మ “ముత్యాలమ్మ తల్లి ”

-భారీ జనసందోహం నడుమ అమ్మవారి గరగల ఊరేగింపు

-జాతర చివరి రోజు కావడంతో మొక్కులు తీర్చుకున్న భక్తులు

-భక్తులను అలరించిన విచిత్ర వేషధారణలు, బాణాసంచా, నృత్యాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





మా కుటుంబాన్ని ప్రజలను చల్లంగా చూడమ్మ ముత్యాలమ్మ తల్లి అంటూ భక్తులు ముత్యాలమ్మవారిని దర్శించుకుని జాతర చివరి రోజున అమ్మవారిని మొక్కుకుంటూ తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. జాతర చివరి రోజు కావడంతో మంగళవారం భారీ సంఖ్యలో భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వెంకటాపురం వాస్తవ్యులు బాచినేని రాజేశ్వరి వారి కుమారుడు బాచినేని ప్రవీణ్ కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములతో అమ్మవారిని అలంకరించి అభిషేకములు, పుష్పాలంకరణ, కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారు ఇచ్చిన లక్ష రూపాయల విరాళంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇదిలా ఉండగా అమ్మవారి జాతర చివరి రోజున అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను గ్రామ పురవీధులలో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి భక్తులు ఇచ్చిన హారతులు, ప్రసాదాలను తీసుకుని వెళ్ళారు.

-ఊరేగింపు హైలెట్స్

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే అమ్మవారి జాతర చివరి రోజున గరగల ఊరేగింపు కార్యక్రమం హైలెట్‌గా నిలిచింది. విచిత్ర వేషధారణలు, కొమ్ము నృత్యాలు, కాళీమాత, కింగ్‌కాంగ్, రాక్షసుడి బొమ్మలు వివిధ వేషధారణలతో అందరిని ఆకర్షించాయి. కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కండ్లు మిరిమిట్లు కొలిపే బాణాసంచా కార్యక్రమం భక్తులను అలరించింది. జాతర చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో భక్తులు దుమ్ముగూడెం చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ప్రజాగోష బిజెపి భరోసా కార్నర్ మీటింగ్



చర్ల ప్రభాతవార్త :

చర్ల మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ శక్తి కేంద్ర ఇంచార్జ్ ముత్తారం రత్తయ్య అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో భద్రాచలం నియోజకవర్గంలో గెలిపించాలని, భద్రాద్రి రాముడి గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి నిధులు, గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు, సీసీ రోడ్లు, రైతు వేదికలు వైకుంఠధామాలు, వీటన్నింటిని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించారని అన్నారు. సొమ్ము కేంద్రానికి సోకు కేసీఆర్‌ది అని అన్నారు. పల్లె నుండి పట్టణానికి అక్కడి నుండి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లను మంజూరు చేసిన ఘనత బిజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణగా మారుస్తామని చెప్పిన కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని, అదేవిధంగా దళితులకు మూడెకరాలకు సాగు భూమి ఇస్తానని, నిరుద్యోగులకు, నిరుద్యోగ భృతి, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, హామీలతో ప్రజలను మోసం చేశారని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచి మోసపూరిత ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గం జాయింట్ కన్వీనర్ బీటగుంట క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాసిగంటి సురేష్‌కుమార్, మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, బూత్ అధ్యక్షులు ముత్తారం శ్రీనివాసాచారి, చింతూరి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణచందు, కార్యదర్శి కొండేటి చంద్రశేఖర్, ఆలెం సమ్మయ్య, ఎడవల్లి శేఖగిరి, చిడెం గోపి, సీనియర్ నాయకులు సాధం లోకనాధం, తోటమళ్ల శ్రీనివాస్, మద్దెల ఉపేందర్, పుప్పాల రంజిత్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటీసీ నర్సరీ గర్మిళ్ళపాడు వేలంకు హాజరవ్వండి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం హెచ్ఎంటీసీ నర్సరీ గరిమెళ్ళపాడు నందు మూడు సంవత్సరాలకు గాను 2023 -2024 -2025 సంవత్సరంలో మామిడి తోట, సపోటా, నిమ్మ, కొబ్బరితోటలు వేలం వేయుటకు నిర్ణయించినందున ఉత్సాహంతో ఎవరైనా తేదీ 23 ఫిబ్రవరిన ఉదయం 11 గంటలకు హెచ్ఎన్‌టీసీ నర్సరీ గర్మిళ్ళపాడుకు రావాలని ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు ఒక ప్రకటనలో తెలియజేశారు. వేలంపాటకు హాజరయ్యే బిడ్డరు ధరావత్ సొమ్ము రూ.3వేలు ముందుగా చెల్లించాలని, సక్సెస్‌ఫుల్ బిడ్డరు మూడు సంవత్సరాల సొమ్ము వెంటనే చెల్లించాలని తోటకు ఏ విధమైన హామీ జరిగిన దాని పూర్తి బాధ్యత బిడ్డరు భరించాలని, ఏ నష్టం జరిగినా ప్రాజెక్టు అధికారి నిర్ణయం ప్రకారం రికవరీ కట్టవలసి ఉంటుందని అన్నారు. పూర్తి మామిడితోట, సపోటా, నిమ్మ, కొబ్బరి తోట మొత్తం ఈ నెల 28లోగా బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందని, వేలం జరుగు సమయమున నిశ్శబ్దంగా ఉండి సహకరించాలని, తోటను పరిశీలించుటకు సెలవు



దినంలో కాకుండా మిగతా కార్యాలయం పని దినములలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యాన అధికారి అనుమతితో పరిశీలించవచ్చునని, సక్సెస్‌ఫుల్ బిడ్డరు సొంతంగా కాపలా పెట్టుకోవాలని, బిడ్డరు పాడిన తోట యొక్క బాగోగులు సాగు మరియు ఏ నష్టం జరుగుండా ఫెన్సింగ్ వేయించుకోవాలని, బిడ్డరు పాడిన తోట యొక్క బాగోగులు సాయ ఏ నష్టం జరగకుండా పెన్సింగ్ వేయించుకోవాలని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ బిడ్డరు పాడిన తోట ఫలసాయంనకు ఏ నష్టం జరిగినా బాధ్యత వహించదని అన్నారు. నర్సరీలో మామిడి తోట 882 చెట్లు , సపోటా 66 చెట్లు, కొబ్బరి 149 చెట్లు, నిమ్మ 87 చెట్లు కలవని, ఈ ఒక్క వేలం రద్దు చేయడం గాని మార్పు చేయడం గాని పూర్తి అధికారి ప్రాజెక్టు అధికారికి కలదని ఆయన అన్నారు.

# జిల్లా న్యాయమూర్తిని సన్మానించిన మధిర 'బార్'



**మధిర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
శిధిలావస్థలో ఉన్న మధిర కోర్టు భవనం స్థానంలో నూతన భవనాల సముదాయాన్ని నిర్మించేందుకు గాను నిధుల మంజూరుకు బాధ్యతయుతమైన కృషి చేసిన జిల్లా జడ్జీ టి శ్రీనివాసరావును మధిర భార్ న్యాయవాదులు మంగళవారం గౌరవ సన్మానం నిర్వహించారు. మధిర కోర్టు స్థానంలో కొత్త కోర్టు భవనాలు నిర్మాణాల నిమిత్తం రూ. 21కోట్లు ప్రభుత్వం మంజూరు చేయగా, ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే. మధిర బార్ చేసిన అనేక విన్నపాలు, అఖిలపక్ష ఉద్యమాలకు, తోడు హైకోర్టు లా విభాగానికి ప్రభుత్వానికి సమాంతరంగా సమస్య స్థితిని తెలియజేసి నిధులను మంజూరు చేయించడంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కీలకపాత్ర పోషించడం గమనార్హం. మధిర బార్ అసోసియేషన్ సభ్యులు, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణతో కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సదర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.... సాధ్యమైనంత తొందరలో మధిరలో నూతన భవనాల్ని అధునాతన సౌకర్యాలతో నిర్మించుకొని కోర్టు కార్యకలాపాలు కొత్త భవనంలో నిర్వహించాలని కోరారు. ఇందుకు తన వంతు సహాయం చేస్తానని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, కార్యదర్శి జ్ఞానేష్, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, దిరిశాల జగన్మోహన్‌రావు, నంబూరి జనార్ధనరావు, కట్ట పూర్ణచంద్రరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌ను యథావిధిగా నడపాలి

## మండలంలో పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో



**మధిర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
అంతర్గత యాజమాన్య ఆర్థిక లావాదేవీల విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలను మూసివేయడం తప్పని, తక్షణమే యథావిధిగా నారాయణ పాఠశాలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ మంగళవారం ఆదేశించారు. మధిర పట్టణంలోని నారాయణ ఫౌండేషన్ స్కూల్ నిర్వాహకులకు భవన యాజమాన్యానికి సంబందించి తలెత్తిన ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో యజమాని పాఠశాలకు తాళం వేయడాన్ని డీఈవో తీవ్రంగా తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవ్వరు తప్పు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. యాజమాన్యం నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించాలని యథావిధిగా బుధవారం నుండి పాఠశాలను నడపాలని స్పష్టమైన ఆదేవాలు ఇచ్చారు. అనంతరం ఆయన మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు వెళ్ళి అకస్మిక తనిఖీ నిర్వహించారు. వెళ్ళిన ఆయన విద్యార్థులకు పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలను సంబంధించి వారి నుండి జవాబులు రాబట్టారు. అలాగే మధ్యాహ్న భోజనంను పరిశీలించిన ఆయన పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేయాలని పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంకు సంబంధించి 100శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. డీఈవో వెంట మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల ఇన్‌చార్జి ఎంఈవో వై ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంది




**చింతకాని, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి, కుటుంబ పాలనతో ప్రజల విసుగు చెందుతున్నారని అటువంటి పాలనకు తుది ముట్టించాల్సిందేనని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమాళ్ల విజయరాజు తెలిపారు. తిమ్మినేనిపాలెం గ్రామంలో ప్రజాగోష బీజేపీ భరోసా యాత్ర మంగళవారం నిర్వహించారు. 9ఏళ్ళ పాలనల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిదులతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి నోజుకోవట్లేదని ఆయన అన్నారు. బీజేపీ పాలనలో మహిళల కోసం ఉచిత గ్యాస్, మరుగుదొడ్లు, బాలింత కిట్లు, రైతుల కోసం ఏటా రూ. 6000నిధి, ఎరువుల సబ్సిడీ, ప్రతిఏటా మద్దతు ధర పెంపులాంటి కార్యక్రమాలు మోడీ పాలనలో అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పల్లెల్లో ఎల్‌ఈడి, లైట్లు, సీసీ రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామాలు లాంటి అభివృద్ధి పనులు సంబందించిన నిధులు కేంద్ర ప్రరభుత్వ వల్లనే అమలు అవుతున్న విషయం అందరికీ తెలి యాలని ఈ భరోసా యాత్రను కొనసాగించడం జరుగుతుందని ఆయన అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ కీలకపాత్ర పోషించిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ తుంగలో తొక్కి అబద్దాలు మాయమాటలతో ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రజల్ని నిట్ట నిలువునా మోసం చేసినందుకు ప్రజకలు క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ పాలనలో విద్య, వైద్యం వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని మిగులు ఆదాయంతో ఏర్పడ్డ ప్రత్యేక రాష్ట్రాన్ని రూ. 5లక్షల కోట్లు అప్పులు పాలు చేశారన్నారు. కేంద్ర నిధులతో నిర్మాణం అయిన జాతీయ రహదారులు తప్ప మిగతా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఇంతవరకు రోడ్ల మరమ్మత్తులకు నోచుకోవటం లేదన్నారు. రోడ్లపై ప్రయాణం ఎంత ప్రమాదకరంగా మారిందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. 5సంవత్సరాలు గడుస్తున్నా గాని కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, నాయకులు తోటకూరి పానకాలరావు, గోదా మంగయ్య గౌడ్, కూచిపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ నుంచి వెంకటనర్సింగరావు సస్పెండ్..!

**జఫర్‌గడ్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :**
జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ బల్లెపు వెంకటనర్సింగరావును సస్పెండ్ చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని రామాలయంలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్‌చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతూ ఆ రోజు నుంచి ఈ రోజు వరకు కుటుంబ సమస్యలు, తగాదాలు తప్ప పార్టీకి, ప్రజలకు ఊరుకు సేవచేసిన సందర్భాలు ఏమీలేవని తెలిపారు. తిడుగులో భూసమస్యలు జఫర్‌గడ్‌లో అసైన్డ్ ల్యాండ్ భూముల సమసనయలు, ఆయన సొంత అవసరాల కోసం కోట్ల రూపాయలు ఉన్నాయని చెప్పి మాయమాటలు చెప్పి కాంగ్రెస్‌లో చొరబడి ఇప్పటివరకు కాంగ్రెస్‌పార్టీ ప్రస్తావన లేకుండా ఉండడం జరుగుతుందని, గత రెండుసంవత్సరాలుగా 22లక్షల రూపాయలు గ్రామపంచాయతీలో పనిచేయకుండా అక్రమంగా వాడుకోవడం జరిగిందని, దీంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం రాకూడదనే ఉద్దేశంతో అతడిని



పార్టీనుంచి సస్పెండ్‌చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సదయ్యగౌడ్, మాజీ మండల అధ్యక్షుడు చిట్టిమల్ల కృష్ణమూరినత, ఉపసర్పంచ్ నంచర్ల లత యాదగిరి, వార్డుసభ్యులు మంచాల మమత, అనిల్, ఎల్లయ్య, సోమనారాయణ, ఎండి. హబీబ్, ఎండి. ముక్తారన అలీ, సిద్దం లింగయ్య, మామిడాల మధుబాబు, జిట్టబోయిన రవి




## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**మధిర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పలు ఆరోగ్య పథకాలతో పాటు వివిధ దీర్ఘకాలిక జబ్బులు, కాన్సర్, బీపీ, షుగర్‌పై దెందుకూరు పీహెచ్‌సీ వైద్యధికారి పృథ్వి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు మంగళవారం నిర్వహించారు. మధిర 2బస్తీ దవఖానా పరిధిలో ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ పార్కు పరిధిలో హెల్త్ మేళాలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన కల్పించారు. మధిర 1 సబ్ సెంటర్ పరిధిలో బాలికల హైస్కూల్ విద్యార్ధిని విద్యార్థులకు సర్వాయికల్ క్యాన్సర్‌పై వివరించి, ఆహార నియమాలను పాటించడంతోపాటు పాస్ట్‌పుడ్‌లు తినడం వలన అనర్దాలను వివరించారు. అదే విధంగా మడుపల్లి మహాదేవపురం, దెందుకూరు, ఖమ్మంపాడు సబ్ సెంటర్‌లో స్కూల్‌లో కాలనీలో పలు చోట్ల హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బందితో పాటు ఆయా పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది, ఆశా ఐకెపీ, అంగన్వాడీలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17న ఊట్కూర్ సామాజిక కేంద్రం వార్షికోత్సవం

**కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం ఊట్కూరు సామాజిక కేంద్రం 8వ వార్సికోత్సవంను ఈ నెల 17న ఉదయం 10గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డా॥ సామినేని రాఘవులు మంగళవారం తెలిపారు. వేడుకల్లో భాగంగా మృత్తిక దినోత్సవం, అంతర్జాతీయ మిల్లెట్స్‌పై చర్చ జరుగుతుందన్నారు. ఎల్‌వోఆర్టీ సీఈవో డా।7 ముత్యాల రామయ్య అధ్యక్షతన జరిగే వేడుకల్లో డా॥ మర్రి సత్యనారాయణరెడ్డి, సాగుబడి డెస్క్ నిర్వాహకులు పి రాంబాబు, కెవికె సలహాదారు మల్లికార్జున్‌రెడ్డి, జేడీఏ విజయనిర్మల, ఏవో బి తారాదేవి, ప్రముఖ శాస్త్రవేత్తలు, రైతు నేస్తం , రైతు రత్న అవార్డు గ్రహితలు, నృత్య కళాకారుని ఏ ఇందు, సర్పంచ్ కోడెమ్ సులోచన, ఎంపిటీసీ ఏపూరి హేమమాలిని తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కామేలిపల్లఓ స్వస్దమన్, స్వస్దఘుర్ పై ముమ్మర ప్రచారం



**కామేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
ప్రతి నెల 14వ తేదీన అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య మేళాలు నిర్వహించడబుతున్నాయి. శారీరక, మానసిక శ్రేయస్సు, పర్యావరణ అనుకూలమైన రవాణా గురించి అవగాహన పెంచడానికి న్యూఢిల్లీలోని అన్ని ఎబి - హెచ్‌డబ్ల్యుసి మంగళవారం సైకిల్ ఈవెంట్‌లు సీవైసీఎల్‌ఎటీహెచ్‌వోఎన్ నిర్వహించారు. అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ (ఎబి-హెచ్‌డబ్ల్యుఎడి) యోగా, జుంబా, లెఇకన్నలైషన్, నిక్షయ్‌పోషణ్ అభియాన్, నాన్ కమ్యూనికేబుల్ డీసీజెస్ స్క్రీనింగ్, డ్రగ్ డిస్ట్రిబ్యూషన్, వంటి కార్యకలాపాలు ఈ ఆరోగ్య మేళాలలో భాగంగా జరిగింది. ఈ ప్రోగ్రాంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా॥ రాంబాబు, కామేపల్లి డా॥ చందన, హెచ్‌ఈవో బి దూప్‌సింగ్, ఏఎన్‌ఎం ఉష, ఆశాలు పాల్గొన్నారు.




# ఘనంగా మొదలైన సీతారామలక్ష్మణహనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: శ్రీ సీతారామలక్ష్మణ్ హనుమాన్ ముత్యాలమ్మ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని తెలగరామవరంలో వేద పండితులు, బాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు స్వామివార్ల ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. వేద పండితులు కొడమంచిలి రాధాకృష్ణశర్మ, ఆలయ ప్రతిష్ట మహోత్సవ నిర్వాహకులు చావల



పురుషోత్తంరావు, చంద్రగిరి హరికృష్ణ, వినోదారావు నారాయణ, మిర్యాల వెంకన్న, శ్రీనివాసరావు, చావల శ్రీనివాసరావు, తోట శ్రీను, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ములకలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :




ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారంగా అందించే మిల్లెట్ ఫుడ్‌ను తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీలు కేంద్రంలో అన్ని రికార్డులు పూర్తిచేసి ఉండాలని, సమయపాలన పాటించాలని, కేంద్రానికి వచ్చిన బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బాలింతలు, గర్భిణులకు మిల్లెట్ ఫుడ్‌ను అందిస్తుందని, ఈ మిల్లెట్ ఫుడ్‌ను ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. తొలుత ఆమె మిల్లెట్ ఫుడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ మెహరామణి, సూపర్‌వైజర్లు నాగమణి, సామ్రాజ్యం, మాధవి, జ్ఞానసుందరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## శివకల్యాణానికి హాజరుకావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

ములకలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



ములకలపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివకల్యాణం, జాతర మహోత్సవం జరగనుందని, ఈ కార్యక్రమానికి రావాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ మంగళవారం కలెక్టరేట్‌లో కలిసి ఆహ్వానించారు. అనంతరం జాతర వాల్‌పోస్టర్‌ను కలెక్టర్‌చే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శెనగపాటి సీతారాములు, పువ్వాళ్ల మంగపతి, కొమరయ్య, పుష్పాల చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన సర్పంచ్‌లు

ములకలపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలానికి చెందిన సీతాయిగూడెం, చౌటుగూడెం, రామ చంద్రాపురం సర్పంచ్‌లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును తాటి సుబ్బన్నగూడెంలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి అధికంగా నిధులు కేటాయిస్తూ అన్నివిధాలుగా మండలానికి అండగా ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా అంటూ అభినందించారు. మంగపేట ఆసుపత్రికి, మండలానికి సీసీ రోడ్ల నిమిత్తం ఇచ్చిన నిధులు ఏ ఎమ్మెల్యే ఇవ్వలేదని, కొత్తగా ఏర్పడిన పంచాయతీలకు పంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం, మారుమూల ప్రాంతమైన పాతగుండాలపాడు గ్రామంలో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకుని సీసీ రోడ్డు వేయించి, బీటీ రోడ్డు మంజూరు చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఎమ్మెల్యే పనితీరును మెచ్చుకుంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. మరోమారు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మీ గెలుపు తథ్యమని అన్నారు.

## చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైక్లోథాన్

చంద్రుగొండ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:



మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో డాక్టర్ కనకం తనూజ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా సైక్లోథాన్ (స్పైక్లింగ్ ఫర్ హెల్త్) కార్యక్రమానికి గ్రామ ప్రజలు, స్కూల్ విద్యార్థులచే సైక్లోథాన్ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. సైకిల్ తొక్కుతూ ఆయుష్మాన్ భారత్ ప్రదర్శించి సైకిల్ ర్యాలీ చేశారు. యోగా గురించి అవేర్నెస్ కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్‌వైజర్లు ఇమాం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రుక్మిణి, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైటెక్ 110సీసీ స్కూటర్ విడుదల

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:




హీరో మోటోకార్ప్ ఆధ్వర్యంలో రూపొందించిన హైటెక్ 110 సీసీ స్కూటర్ - ఎక్స్ 00ఎంను మంగళవారం విడుదల చేశారు. పరిశ్రమలో మొట్టమొదటి, కార్నర్ బెండ్ లైట్ (హీరో ఇంటెలిజెంట్ కార్నరింగ్ లైట్‌తో ఈ స్కూటర్ వస్తుందని, ఈ విభాగంలో మొదటి, పెద్ద, విస్తృత టైర్లు కలదని, ఫ్యూచరిస్టిక్ డిజైన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, అసమానమైన చురుకుదనం, అత్యున్నత సౌకర్యం కలదని నిర్వాహకులు తెలిపారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్‌బీఐ అడిటర్ రమేష్‌లు పాల్గొని ఈ స్కూటర్‌ను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో మోటార్ ప్రొపైటర్ మచ్చ వెంకటేశ్వరరావు, సిబ్బంది, శ్రీరాం ఫైనాన్స్ డీఎం తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

చుంచుపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:



రుద్రంపూర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా జీఎం జక్కం రమేష్‌ను టీబీజీకేఎస్ నాయకులు కోరారు. 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, ఎంపీటీసీ రమేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాసపల్లి రాజేంద్రప్రసాద్, మండల జయరాజులు వినతి పత్రం అందించారు. రుద్రంపూర్‌లో ఉన్న గ్రంథాలయం సుమారు పది సంవత్సరాలుగా మూతపడిందని, తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని అన్నారు. సంతగ్రౌండ్‌లో ఉన్న స్టేజ్ రిపేర్ చేయాలని, వాటికి కావాల్సిన మరమ్మతులు వెంటనే చేయించి ఉపయోగంలోకి తేవాలని కోరారు.

## ఉపాధ్యాయుల సంఘం డైరీ ఆవిష్కరణ

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో డైరీ, క్యాలెండర్, స్టిక్కర్‌లను ఆవిష్కరించడం జరిగిందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) ఇంచార్జ్ ఆర్సీవో (గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం తరుపున 2023 సంవత్సరమునకు సంబంధించిన డైరీలు, క్యాలెండర్, స్టిక్కర్లు భద్రాచలం గురుకుల కళాశాల ప్రిన్సిపల్, ఇతర సంఘ ప్రతినిధులు, టీచర్ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ డైరీ, క్యాలెండర్, స్టిక్కర్‌లను అన్ని గురుకుల పాఠశాలలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలకు, ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రిషికేష్‌కుమార్, రీజినల్ అధ్యక్షులు దేవదాసు, రాష్ట్ర మహిళా సంఘం ప్రతినిధి సునీత, ఇతర సంఘం సభ్యులు ఎస్.సరోజిని, బి.సుజాత, ఈ.మమత, ఏ.అనసూర్య, ఏ.రాంబాబు, గురుకులం సెల్ ఏవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతికి టీబీజీకేఎస్ సంతాపం

కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: మంగళవారం రామవరంలోని నాగయ్యగడ్డ ఏరియాలో నివాసం ఉంటున్న మహేశ్వరం శ్రీనివాస్ (58) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. పీవీకే 5 షాఫ్ట్‌లో సపోర్టుమెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం నాడు మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, 9వ వార్డు కౌన్సిలర్ మోరె రూప, గౌస్, సత్తార్‌పాషా, మోరె రమేష్, రహీం పాషా, రమాకాంత్, ఆర్వీ వల్లాల రాజేశం, వల్లాల శంకర్, రాధాకృష్ణ, రాజయ్య, హనుమంతులు ఉన్నారు.



# ఉమా సోమలింగేశ్వరస్వామి దేవాలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**- చైర్మన్‌గా కొదుమూరి కోటేశ్వరరావు**

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాములు నాయక్**

*జూలూరుపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

మండలంలోని పాపకొల్లు గ్రామంలో కాకతీయుల కాలం నాటి ఉమా సోమలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం మంగళవారం ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా కొదుమూరి కోటేశ్వరరావు, పాలక మండలి సభ్యులుగా ధరావత్ రవీంద్రబాబు, ధర్మరాజుల వెంకటనారాయణ, కడియాల పుల్లయ్య, బానోత్ సక్రు, అరిగెల నరసింహారావు, సున్నం నాగమణిలు ప్రమాణ



స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ పొలిమేరలో పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో ఆలయ ఈవో చంద్రశేఖర్ స్వాగతం పలికారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ చైర్మన్, ధర్మకర్తలను ఎమ్మెల్యే రాములునాయక్‌ను సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేవాలయాన్ని సందర్శించే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ కళావతి, ఎంపీటీసీలు స్వాతి, పెండ్యాల రాజశేఖర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల విజయభాస్కర్, రోకటి రంగారావు, ఎల్లంకి సత్యనారాయణ, యదళ్లపల్లి వీరభద్రం, పొన్నెకంటి సతీష్ కుమార్, రామిశెట్టి రాంబాబు, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ బెల్‌సింగ్, ఆలయ ఈవో హరిచంద్రశేఖర్, చౌడం నరసింహారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తొండెపు నాగమణి, తొండెపు సుబ్బారావు, కొమ్మినేని పాండురంగారావు, మహబూబ్, వనితి వెంకటేశ్వర్లు, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## హెల్త్ కార్డుపై అవగాహన

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

మండలంలోని ఉల్వనూరు గ్రామంలో ఉపసర్పంచ్ బర్ల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ప్రజలకు హెల్త్ కార్డుపై అవగాహన కల్పించారు. ఉల్వనూరు, కొత్తూరు, పెద్దకలస గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ తెల్లరేషన్ కార్డుదారులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకంలో నమోదు చేయించుకోవాలని, హెల్త్ కార్డులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## డైరెక్టర్లను సన్మానించిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో నూతనంగా నియమితులైన డైరెక్టర్ (ఓపీ) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) జి.వెంకటేశ్వర్‌రెడ్డిలను మంగళవారం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, లైజన్ ఆఫీసర్లు మాలకొండయ్య, చంద్రశేఖర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కనుకుల తిరుపతి, కేంద్ర కమిటీ సభ్యులు ఎంవీ రావు, మోరె రమేష్‌కుమార్, సాయికృష్ణలు శాలువ కప్పి సత్కరించారు. బుద్ధుని విగ్రహం అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ ఆనందరావు, డీజీఎం మేకల కనకయ్య, జీకేవోసీ బ్రాంచ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సెంట్రల్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ రాంబాబు, బాలరాజు, సూరజ్‌లు పాల్గొన్నారు.

## పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి

*చండ్రుగొండ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



గిరిజన, గిరిజనేతర పేదలు సాగులో ఉన్న భూములకు కూడా పట్టాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ వర్సా రవికుమార్‌కు అందించారు. మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ... మండలంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు వేలాది ఎకరాల భూములను ఫారెస్టు భూములకు పట్టాలు ఇచ్చేందుకు వేలాది ఎకరాల భూములను ఫారెస్టు పంచాయతీ అధికారులు సర్వే నిర్వహించడం జరిగిందని, కానీ సర్వే అనంతరం గెలిచిన నేతలు పేదలకు సాగులో ఉన్న భూములకు పట్టాలు రావని, ఒకటికంటే ఎక్కువ చోట్ల సాగులో ఉంటే సర్వే చేసిన భూమి ఆన్‌లైన్‌లో చూపించడం లేదని అన్నారు. సర్వే చేసిన మొత్తం భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలూరి రామిరెడినడ, పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తిరుమలయ్య, ప్రతాప్, చింతల భూపాల్, గోపాల్, చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారిణికి సన్మానం

*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



కేటీపీఎస్ 5,6 దశల్లో జేపీఏగా విధులు నిర్వహిస్తున్న కున్సోత్ వీరన్న కుమార్తె మౌనిక ఇటీవల జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్టేట్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో షటిల్ బ్యాడ్మింటన్‌లో అత్యంత ప్రతిభ కనపర్చి ప్రథమబహుమతి సాధించింది. నేషనల్ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు సదరు క్రీడాకారిణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, అనీల్‌కుమార్, సౌజన్య, సీఈ కార్యాలయం షఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి వైద్యానికి సహాయం

*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కేటీపీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి వైద్యానికి ఉపాధ్యాయులు సహాయం చేశారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సంతోష్‌కు పాఠశాలలో ఆడుకుంటున్న సమయంలో కనుబొమ్మపైభాగాన దెబ్బ తగిలింది. దీంతో వెంటనే ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకెళ్లమని చెప్పారు. హైదరాబాద్‌కు తీసుకొని వెళ్లగా సర్జరీ అవసరం ఎక్కువ ఖర్చు అవుతుందని తెలిపారు. సంతోష్ తండ్రి కటింగ్‌షాపుతో జీవనం సాగిస్తున్నాడు. దీంతో ఇద్దరు ఉపాధ్యాయులు కలిసి హెచ్‌ఎం సంగమేశ్వరరావు సమక్షంలో ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా కేటీపీఎస్ ఎస్ఈ యుగపతి, ఎస్ఈ శ్రీనివాసరావులు సంతోష్‌తండ్రికి రూ.26 వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ ఏఈలు కిరణ్‌కుమార్, వేణు, ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు, ప్రేంకుమార్, మాధవి, మహాలక్ష్మి, హేమ, శ్రీలత, సైదులు, రాజశేఖర్, గంగరాజు, శ్రీను పాల్గొన్నారు.

## ఇందిరాపార్కు నిరసనలో పాల్గొన్న బీఎంఎస్ నాయకులు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపర్కు దగ్గర భారీ సంఖ్యలో వేల మంది కార్మికులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల నుంచి, రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మిక సంఘాల కార్యకర్తలు పెదనద ఎత్తున హాజరై ఘనంగా విజయవంతం చేశారు. సింగరేణి నుంచి అన్ని ఏరియాల నుంచి వందల సంఖ్యలో కార్మికులు భారీగా ఈ కార్యక్రమంలో పాలొనగన్నారు. బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి వేదికపై నుంచి మహాధర్నాకు హాజరైన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తిలో 70 శాతం




కాంట్రాక్టు కార్మికుల ద్వారా వస్తుందని, రాబోయే కాలంలో దీనిపై నియంత్రణ ఉంచి రెగ్యులర్ ఉద్యోగులు ఎంత బొగ్గు తీయాలి కాంట్రాక్టర్ ద్వారా ఎంత ఉత్పత్తి చేయాలన్నది ఒక బార్డర్ లైన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.



సింగరేణి నుంచి జాతీయ కార్యదర్శి మాధవ్‌ణాయక్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో స్వరాష్ట్రం పాలనలో ఆర్థిక సంక్షోభంలో ఉందని, నిధుల దోపిడి జరుగుతుందని, కాంట్రాక్టీకరణ పెరిగిపోయిందని, తాడిచర్ల బొగ్గు గనులను స్వరాష్ట్రంలోనే ప్రైవేట్‌పరం చేశారని సింగరేణి యాజమాన్యం స్వరాష్ట్రంలో బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనకుండా ఒత్తిడి తెచ్చి లిక్కర్ స్కాంలో ఉన్న శరత్ చంద్రారెడ్డికి కోయగూడెం ఓసీ కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఆ నెపాన్ని కేంద్రంపై నెట్టడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, పులి రాజారెడినడ, పవన్‌కుమార్, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో వీరజవాన్లకు నివాళి

*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

విశ్వహిందూపరిషత్ పాల్వంచ కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సెంటర్‌లో వీరజవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన పుల్వామాలో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు భారత జవాన్లు ప్రయాణిస్తున్న వాహనంపై దాడి చేసి 41 మంది భారత జవాన్లను అమానుషంగా పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు వీహెచ్‌పీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడిదేశి వెంకటేశ్వర్లు, చిలుకూరి నాగేశ్వరరావు, గంగాధరి సీత, కొమ్ము నరేష్, చెంచాని శ్రీనివాసరావు, తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే శివలింగంపై సూర్యకిరణాలు పడే ఏకైక శివాలయం 'ఆత్మలింగేశ్వరాలయం'

**- మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు**

**- పాశుపత రుద్రహోమం, శివలీలా కల్యాణం**

**- విలేఖరుల సమావేశంలో ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు**

**- శివరాత్రి పూజల కరపత్రాలు విడుదల**

*పాల్వంచ, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

తెలగాణ రాష్ట్రంలోనే సూర్యకిరణాలు శవలింగంపై పడే ఏకైక శివాలయంగా పాల్వంచ గోవర్ధనగిరి కాలనీ చింతల మఠం చెరువుకట్టపై ఉన్న కాకతీయుల కాలంనాటి శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయం అని ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు, టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు శివరాత్రి పర్వదినానికి సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలకంలో స్వామివారికి ఏకవింశతి ద్రవ్యసహిత సుగంధ ద్రవ్యాభిషేకం, పాశుపత రుద్రహోమం, శివలీలా కల్యాణం జరుగుతుందని చెప్పారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన నామ శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి శనివారం 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన స్వామివారికి పంచామృక దీక్షగా విశేష పూజాభిషేక, హోమ,



లీలా కల్యాణమహోత్సవం భక్తుల సహాయసహకారాలతో చేయడానికి సంకల్పించామని అన్నారు. పరమశివుడు లింగాకారంగా మాఘబహుళ చతుర్దశినాడు ఉద్భవించినాడని పురాణాలు చెప్తున్నాయని, అందుకే మనం ప్రతీ సంవత్సరం మాఘబహుళ చతుర్దశిని మహాశివరాత్రి అంటే శివుని జయంతి అని అర్ధం అని, శివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో శివమహానుభావుడు అవిర్భవించినాడని, శివ, ఆవిర్భావకాలాన్ని లింగోద్భవకాలం అని అంటారన్నారు. ఇందులో భాగంగా బుధవారం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 15వ తేదీన బుధవారం నాడు గోపూజ, గోసహిత ఆలయ ప్రదక్షిణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, మండపారాధన, లఘున్యాసపూర్వక రుద్రాభిషేకం, అంకురార్పణ, విష్ణుసమస్రనామ స్తోత్రపారాయణ, నీరాజన మంత్రపుష్పాదులు, తీర్ధప్రసాదవినియోగం, 16వ తేదీన ఉదయం గోపూజ, గణపతి పూజ, ఏకవార రుద్రాభిషేకం, లక్ష్మీగణపతి హోమం, లింగాష్టక పారాయణం, శివఅష్టోత్తర పూజ, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగం ఉంటుందన్నారు. 17వ తేదీన శుక్రవారం ఉదయం గోపూజ, గణపతి పూజ, ఏకవార రుద్రాభిషేకం, మహాలక్ష్మీ హోమం, శివసంకల్ప పారాయణ, రుద్రపాశుపత హోమం, నీరాజన మంత్రపుష్పాదులు, తీర్థప్రసాద వినియోగం, 18వ తేదీన ప్రత్యేక గణపతిపూజ, పంచామృత ఫలరసములతో ఆత్మలింగేశ్వరస్వామి, వార్కి ఏకవార రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం, నవగ్రహ హోమం జరుగుతుందని, రాత్రి ముత్యాల తలంబ్రాలతో శివలీలా కల్యాణ మహోతనసవం ఉంటుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో జరిగే అభిషేకాల్లో పాల్గొనే భక్తులకు గోత్రనామములు ముందుగా నమోదు చేయించుకోవాలని, శివరాత్రి రోజున ప్రాత:కాల అభిషేకం, శివీలాల కల్యాణంలో కూర్చునే దంపతులు తమతమ వివరాలను ముందుగా ఆలయం వద్ద నమోదు చేసుకోవాలని, ఈ మహాశివరాత్రి ఉత్సవములకు, అన్నప్రసాద కార్యక్రమాలకు భక్తులు, ధన, ధాన్య, ద్రవ్య, వస్తురూపేణ ఆలయ కమిటీ వారికి అందజేసి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది మే నెలలో హంపీపీఠం వారి ఆధ్వర్యంలో ఆత్మలింగేశ్వరస్వామి ఆలయ పున:ప్రతిష్ట కార్యక్రమాలు విజయగణపతి, ఆత్మలింగేశ్వరస్వామి, భువనేశ్వరిదేవి, శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, వాస్తుగణపతి, కాలభైరవస్వామి, జోడునాగులు, శ్రీగోపాలకృష్ణస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, 33 అడుగుల 3 అంగుళాల పంచముఖ ఆంజనేయస్వామి వారికి విగ్రహం, మహానంది, ధ్వజస్తంభం ప్రతిష్టలు ఉంటాయని చెప్పారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమర జవాన్లను స్మరిస్తూ విద్యార్థుల ర్యాలీ

**తెలంగాణ నారాయణ విద్యార్థుల స్ఫూర్తిదాయక కార్యక్రమం**

*ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :*



2019వ సంవత్సరంలో పుల్వామాలో జరిగిన ముష్కరుల బాంబుదాడిలో అసువులు బాసిన అమర వీర సైనికుల బలిదానాలను స్మరిస్తూ వీడీయోస్ కాలనీలోని తెలంగాణ నారాయణ పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రారంబానికి ముందు అమరవీరులకు పాఠశాల డైరెక్టర్లు గన్నవరపు చంద్రశేఖర్‌రావు, కొదుమూరి నాగపవన్, ప్రిన్సిపాల్ నరేంద్రవర్మలు నివాళులర్పించారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.... ఉగ్రవాదం ప్రపంచానికి పట్టిన పీడ అని, వారితో పోరాడుతూ దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు మనం ఏమిచ్చినా, రుణం తీర్చుకోలేమని, వారి త్యాగాలను స్మరిస్తూ, మన దేశాన్ని ఉగ్రవవాదుల నుండి కాపాడుతూ అమరులైన సైనికుల కుటుంబాలకు అండగా నిలబడటం మనందరి ధర్మం అని అన్నారు. తదనంతరం జరిగని ర్యాలీలో తెలంగాణా నారాయణ పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




# అర్ధరాత్రి సమయంలో మట్టితోలకాలు

**- పరిశీలించిన మైనింగ్ అధికారులు**

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం కిన్నెరసాని, రాజాపురం గ్రామాల నుంచి రాత్రి సమయంలో అక్రమంగా మట్టితోలకాలు జరుగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు మంగళవారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. యధేచ్ఛగా ప్రొక్లైన్ల సాయంతో లారీతో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు వారు గుర్తించారు. అనుమతులు లేకుండా రాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న



టిప్పర్‌ను ఫారెస్టు అధికారులు పెద్దమ్మతల్లి గుడి ప్రాంతంలో పట్టుకొని డిపోకు తరలించారు. ఈ నేపద్యంలో అధికారులు పరిశీలన చేసి మట్టి తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోనున్నారు. ఈ పరిశీనలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హచ్చా, మైనింగ్ ఏడీఈ జైసింగ్, మైనింగ్ సర్వేయర్ శాంతకుమారి, అధికారులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సు పోస్టులకుసంబంధించి ప్రొవిషనల్ జాబితా ప్రదర్శన

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల ప్రధాన పర్యవేక్షణాధికారి సమక్షంలో జిల్లా పరిధిలోని 9 స్టాఫ్ నర్సు పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిన నియమించేందుకు 5.11.2022 న జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా ధరఖాస్తులు చేసుకున్న వాటిలో నుంచి అర్హత పొందిన వాటిని ప్రదర్శించారు. ఇందుకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే లికిత పూర్వకంగా తమకు తెలియజేయాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్ తెలిపారు. తమ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రదర్శించామని, ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు.

# గ్రూప్స్‌కోసం ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 2, 3, 4 పోటీ పరీక్షలకు ఎస్సీ యువతకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, ఇందుకోసం ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి అనసూర్య తెలిపారు. మొత్త వందమంది అవకాశం ఉందని, అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 18వ తేదీ వరకు అవకాశం ఉన్నందున అర్హులైన వారందరూ ధరఖాస్తులు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కొత్తగూడెం అసిస్టెంట్ సోషలన వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్‌రావు 9908365966, భద్రాచలం, పాల్వంచ డివిజన్ల అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శివభాస్కర్ - 9441079188 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# మంజిత్ కాటన్ మిల్లులో ప్రమాదం

**- కార్మికుడికి గాయాలు**

*సుజాతనగర్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

మండలంలోని దేగలమడుగులో ఉన్న మంజిత్ కాటన్‌మిల్లులో జరిగిన ప్రమాదంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కూలీకి గాయాలయ్యాయి. ఈ మేరకు సుజాతనగర్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మధ్యప్రదేశ్ రాష్ట్రం కటార్‌పురం గ్రామం మోయిడాకు చెందిన సునీల్‌కటారే అనే



యువకుడు దేగలమడుగు గ్రామంలో మంజిత్ కాటన్ మిల్లులో పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా బైవ్ క్రషింగ్ మెషిన్‌లో తన కుడిచెయ్యి ఇరుక్కుపోయిన కారణంగా తన చెయ్యి పూర్తిగా నుజ్జునుజ్జయింది. వెంటనే తోటి కార్మికులు హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. క్షతగాత్రుడికి ఇదనదరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణకు మధ్యప్రదేశ్ నుంచి వలస వచ్చి ఇక్కడ కాటన్ మిల్లులో పనిచేస్తున్నాడు. మిల్లు యాజమాన్యం సునీల్‌కటార్‌కు నష్టపరిహారం ఇవ్వాలని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి కార్మికులు పోలీసులను కోరారు.

# రేపు నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ నందు ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని బూర్గంపహాడ్ ఎంపీడీవో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇదొక సువర్ణ అవకాశామని, కావున మండలంలోని ప్రతి నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలని సూచించారు.

# మంచి దృక్పదమే విజయానికి సోపానం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**డా॥ టి శ్రీనివాసరావు**



ఖమ్మం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) : మంచి దృక్పథంతో ఏదైనా పనిని ప్రారంభిస్తే విజయం ఖచ్చితంగా వరిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు మంగళవారం పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైన సందర్భంగా న్యాయమూర్తి మంగళవారం న్యాయసేవాసదన్‌లో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లోక్ అధాలత్ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అభినందించటం వలన పనిచేసిన వారు ఇంకా ఎక్కువ కష్టపడతారని పని చేయని వారు స్ఫూర్తి పొందుతారని ఆయన అన్నారు. అటెండర్ నుంచి అధికారి వరకు ప్రతి ఒక్కరూ చేసిన కృషి ఫలితంగానే అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించినట్లు ఆయన అన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్ దానీరూత్ మాట్లాడుతూ.... జిల్లా న్యాయమూర్తి దిశా నిర్దేశ్యం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ.... జాతీయ లోక్ అదాలత్‌లో 153సివిల్ కేసులు పరిష్కారం అవటం ఆనందదాయకమన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ.... ఇకముందు కూడా లోక్ అదాలత్ విజయానికి న్యాయవాదుల నుంచి సహకారం ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులను, పోలీసు అధికారులను, న్యాయవాదులను భీమా కంపెనీ అధికారులను న్యాయశాఖ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు డి రాంప్రసాదరావు, ఎం అర్చనాకుమారి, వి అపర్ణ, ఎన్ అమరావతి, కె ఆషారాని, ఎన్ శాంతిసోని, ఆర్ ఆశాలత, న్యాయవాదులు ఎం నిరంజన్‌రెడ్డి, బి గంగాధర్, ఆర్ హరిప్రసాద్, జి హరేందర్‌రెడ్డి, కె రామారావు, వీరేందర్, జి సీతారామరావు, ఎస్ రాంబాబు, బీమా కంపెనీ అధికారులు కె సంధ్య, నాజర్ కె రాజేశ్యాం, సాంకేతికాధికారి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.




## హక్కుల కోసం పోరాడే సంఘం ఐజేయు

**జర్నలిస్టు డైరీ ఆవిష్కరించడం ఆనందంగా ఉంది**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం, ప్రభాతవార్త ఫిబ్రవరి 14 :



జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాటాలు చేసే సంఘం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఆ సంఘానికి అనుబంధంగా ఉన్న టీయుడబ్ల్యుజె సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 20,23 జర్నలిస్టు డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. డైరీ ఆవిష్కరణ మంగళవారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితులు,. తనకు ఇష్టమైన సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్‌రెడ్డి ఈ సంఘానికి జాతీయ అధ్యక్షులుగా పని చేస్తున్నారని అన్నారు. ఆయన నాయకత్వం వహిస్తున్న సంఘం అంటే తనకు అభిమానం ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. టీయుడబ్ల్యుజె (ఐజేయు) ఆధ్వర్యంలో మంచి డైరీని రూపొందించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు అనేక హక్కులను సాధించుకున్నారని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పని చేసే జర్నలిస్టు నాయకులందరికి ఆయన అభినందనలు తెలిపారు. డైరీని ఆవిష్కరించుకున్న సందర్భంగా జర్నలిస్టులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయుచ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ మాట్లాడుతూ.... డైరీని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో మంత్రిని జర్నలిస్టు నాయకులు అందరితో కలిసి రాంనారాయణ ఘనంగా సత్కరించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, మా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఆర్‌జెసి కృష్ణ, టీయుడబ్ల్యుజె ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, రాష నాయకులు నరవనేని వెంకట్రావు, ఐజేయు నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, ఉషోదయం శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, ఐజేయు జిల్లా కోశాధికారి శివానంద జిల్లా ఉపాధ్యక్షులు మొహినుద్దీన్, తాతా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు యోగినాటి మాధవరావు, నామ పురుషోత్తం, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్, నాయకులు రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, టీవీ 9 బ్యూరో వాసు, నాయకులు ఏటూరు వేణుగోపాల్, జనార్దన్‌చారి, రాయల బసవేశ్వరరావు, వివిధ పత్రికలు చానళ్ళకు చెందిన బ్యూరో, కెమెరామ్యాన్లు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సభలో**

**నగర మేయర్ పూనుకొల్లు నీరజ**

**పుల్వామా అమరవీరులకు ఘన నివాళి**




ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త) : క్రీడలు విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముగిసిన స్పోర్ట్స్ మీట్ ముగింపు సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల వలన విద్యార్థుల మధ్య పరస్పర అవగాహన, సాన్నిహిత్యం పెరుగుతాయన్నారు. దీనివలన స్నేహం పెరిగి విద్యార్థి బృందాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. పాఠాలతో పాటు ఆటల్లోనూ ప్రావీణ్యం పెంచుతున్న స్మార్ట్ కిడ్జ్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.... విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి తమ పాఠశాల ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో, పర్వదిన ఉత్సవాల నిర్వహణ, పిక్నిక్‌లు, ప్రజా ప్రయోజన స్థలాలట సందర్శన తదితర అంశాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. స్పోర్ట్స్ మీట్ ద్వారా విద్యార్థుల్లో క్రీడా చైతన్యం పెంచుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమారి, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి, సుధాకర్, 56వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, పీఈటీ క్రాంతి కిరణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. తొలుత విద్యార్థులు భరతనాట్యంతో అతిథులకు స్వాగతం పలికారు. సభలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులర్పించారు.



# బిజేపీ ఆధ్వర్యంలో ప్రజాఘోష బిజేపీ భరోసా కార్యక్రమం



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ప్రజా ఘోష బిజేపీ భరోసా తెలంగాణ రాష్ట్రంలోని 11 వేల కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో సోమవారం పట్టణంని చాకలబజార్ నందు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ శక్తి కేంద్ర ఇంచార్జ్ వి.క్రాంతి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ ప్రజలకు వివరిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కేంద్ర ప్రభుత్వ పకాలను పక్కన పెట్టిందని, ప్రభుత్వం ఇప్పటికైనా మన రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, ప్రతి పేదవాడిని ఆదుకోవాలని, శక్తి కేంద్ర ఇంచార్జ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాడబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్ కొంజర్ల ముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన గొర్రముచ్చు జయరాజు, మండల ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకట స్వుయ్య, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, బిజేవైఎం జిల్లా నాయకుల ములిశెట్టి నిఖిల్, బిజేవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్, సిద్దార్థ, పోలింగ్ అధ్యక్షులు బి.ఎస్.నారాయణరావు, నాగమణి పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్‌లకు నివాళులు

సారపాక, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని ఒక హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14వ తారీఖున అసువులు బాసిన వీర జవాన్‌లకు ఒక హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆశ్రమం నందు ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మిట్టకంటి సంజీవరెడ్డి మాట్లాడుతూ .. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మన దేశం కోసం పుల్వామా దాడిలో అసువులు బాసిన వీర జవాన్‌లకు మనమందరం నివాళులు అర్పించాల్సిన బాధ్యత అందరికి ఉందన్నారు. కో.ఆర్డినేటర్ కడాలి నాగరాజు, కోశాధికారి పొన్నాల కవిత, పప్పుల జయ పాల్గొన్నారు.




## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇప్పించాలి

**-ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో**

**జాయింట్ డైరెక్టర్ సూర్యశ్రీకి వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మిక సిబ్బందికి పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ జాయింట్ డైరెక్టర్ సూర్యశ్రీని కలిసి ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శిరీష, వెటర్నిటీ చైల్డ్ ఆఫీసర్ చైతన్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ నాయకులు గౌస్, కేదారి, వెంకన్న, తిరుమలరావు, వెంకటేశ్వర్లు, భవాని, జోస్న, మీనా, సాయి లక్ష్మీ, మణి, మంగ, విజయ, అన్నపూర్ణమ్మ, పద్మ, ఝాన్సీ, ప్రణయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య అధికారుల తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి ఏరియా ఆసుపత్రులతో పాటు శ్రావ్య, స్రింగ్ ప్రైవేటు ఆసుత్రుల్లో జిల్లా వైద్య అధికారులు డిప్టె డీఈఎంవో బృంధం ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఆయా ఆసుపత్రుల్లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్‌లను పరిశీలించారు. ఎఫ్ ఫామ్ ఆడిట్ నిర్వహించి ఏ విధంగా ఆన్‌లైన్ చేయాలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎఫ్ ఫామ్‌ను ఆన్‌లైన్ చేసి తరువాత వాటి ప్రతులను డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయానికి 5 తేదీ లోపు పంపాలని సూచించారు. పీసీఅండ్‌పీఎన్‌డీటీ యాక్ట్-1994 ప్రకారం అనుమతులు లేకుండా స్కానింగ్ నిర్వహించినా, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను ఒక చోట నుండి మరో చోటకు మార్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈ ఎంవో ఎండీ పయాజ్‌మొయిద్దిన్, హెల్త్ ఎడ్యుకేటర్ ఐ.విజయ్‌కుమార్, ఎల్‌డీసీ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు

**-పోలీసు ఉద్యోగాలు సాధించాలి**

**-మణుగూరు ఏరియా జీఎం డి.రామచందర్**




*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:* సింగరేణి సంస్థ యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా పరిసర ప్రాంతాల అభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని మణుగూరు ఏరియా జీఎం డి.రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు నందు పోలీసు రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఫిజికల్ టెస్ట్ నందు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రాత పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్‌తోపాటు అవసరమైన పుస్తకాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఇప్పటికే మణుగూరు ఏరియాలో మూడు నెలల పాటు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ర్యాలీ కొరకు నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు అందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రాత పరీక్షల కోసం ఉచితంగా స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 15న అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్లాసులు నిర్వహించనున్నట్లు ఇందుకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని పోలీసు శాఖలో ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలన్నారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం ఏ నాగేశ్వరరావు, డీజీఎం(పర్సనల్) ఎస్ రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, బోనోతు కృష్ణ, వీరభద్రయ్య, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**-మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:* టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి మణుగూరు మండలంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు, పార్టీ నాయకులు, మహిళలకు, అభిమానులకు ఆ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నిర్వహించిన జోడో యాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలి వచ్చి హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, యువజన ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్, కొత్తపల్లి సత్యనారాయణ, షేక్ లతీఫ్, శివ, లాలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ప్రజాగోస-భాజాపా భరోసా



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:* పినపాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాగోస భాజాపా భరోసా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మణుగూరు మండలంలోని బొంబాయికాలనీ, రాజీవ్‌గాంధీనగర్, తదితర ప్రాంతాల్లో స్ట్రీట్‌కార్నర్ సమావేశాలు నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబపాలనతో పాటు బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపనసీతారామరాజు వివరించారు. ప్రజలు రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపడం ఖాయమన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ పిలుపుమేరకు భరోసా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పల్లపు కిషోర్‌బాబు, మీసాల దుర్గారావు, మందపాటి మురళీమోహన్‌రాజు, పాయం అఖిల్, ఏనిక శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో యాత్రలో హామీ నెరవేర్చిన రేవంత్‌రెడ్డి



*అశ్వాపురం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త.* టిపిసిసి అధ్యక్షులు,మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం జగ్గారంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.వృద్ధుల సమస్యల గురించి మాట్లాడుతుండగా ఆశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం ఆశ్రమానికి త్రాగునీటి సమస్య వుందని చెప్పడంతో స్పందించిన ఆయన మంచినీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు.మంగళవారం ఆయన నియోజకవర్గం వీడకముందే,పార్టీ సీనియర్ నాయకులు,స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ బొలిశెట్టి నర్సింహయ్య సతీమణి రాములమ్మ,కుమారుడు విజయభాస్కర్ చేతులమీదుగా బోరు వేయించి ఆశ్రమం త్రాగునీటి సమస్యలను తీర్చడంతో ఆశ్రమ నిర్వాహకురాలు సంతోషం వ్యక్తంచేస్తూ,బోరు విషయమై ఎంతోమందికి విన్నవించుకున్నా చూద్దాం,చేద్దాం అన్నారు తప్ప ఎవ్వరూ సమస్యను పరిష్కరించలేదని,రేవంత్‌రెడ్డి సార్ సోమవారం ఆశ్రమాన్ని సందర్శించి మాటిచ్చి మంగళవారం నెరవేర్చారని,మీలాంటి నాయకులు రావాలి సార్ అంటూ కృతజ్ఞతలు తెలిపింది.

# నియోజకవర్గ అభివృద్ధికి రూ. 54 కోట్లు మంజూరు : సండ్ర

## డిఎంఎఫ్‌టి నిధులతో సీసీ,బీటీ రోడ్లు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు

*సత్తుపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చొరవతో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 54 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లో డిఎంఎఫ్‌టీ నిధుల నుంచి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలను పై నిధులతో చేపట్టనున్నట్లు సండ్ర తెలిపారు. నియోజకవర్గ ప్రజలు అవసరాల నిమిత్తం అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

ఈ దిగువ తెలిపిన మండలాల్లో మంజూరైన పనులు ....

సత్తుపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 36 సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 1 కోటి 50 లక్షల 70 వేలు మంజూరయ్యాయని, అదే విధంగా మండలంలో తుంబూరు, బేతుపల్లి, నారాయణపురం, రేజర్ల, సధాశివునిపాలెం, కాకర్లపల్లి, సిద్దారం, రామానగరం, గంగారం గ్రామాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు కొకొక్క హాల్‌కు రూ. 25 లక్షల చొప్పున, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు గ్రామాలలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాల కోసం కొకొక్క హాల్‌కు రూ. 25 లక్షల చొప్పున ,వేంసూరు మండలంలోని గ్రామాలలో 41 సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 1 కోటి 79 లక్షలు మంజూరయ్యాయి. అదే విధంగా మండలంలోని దిద్దుపూడి,వెంకటాపురం, భరణిపాడు, కందుకూరు, లచ్చన్నగూడెం, వేంసూరు, మర్లపాడు, రామన్నపాలెం, బీరపల్లి, లింగపాలెం, భీమవరం, కుంచపర్తి,, అడసర్లపాడు (మాల), అడసర్లపాడు (మాదిగ) ప్రతి కమ్యూనిటీ రూ. 25 లక్షల చొప్పున రూ. 3 కోట్ల 65 లక్షలు 14 కమ్యూనిటీ హాల్స్‌కు మంజూరయ్యాయని తెలిపారు. పెనుబల్లి మండలంలో గ్రామాలలో 62 సీసీ రోడ్లకు రూ. 2 కోట్ల 93 లక్షల 50 వేలు మంజూరయ్యాయని అదే విదంగా మండంలంలో గౌరవరం, ఏరుగట్ల, గణేష్‌పాడు, పెనుబల్లి ఎస్సీ, చింతగూడెం, బంధాలపాడు, లంకపల్లి, టేకులపల్లి , కోంద్రుపాడు, పాత కుప్పెనగుంట్ల, లింగగూడెం గ్రామాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు ఒకొక్కర కమ్యూనిటీ హాల్‌కు రూ. 25 లక్షల చొప్పున, టేకులపల్లి, లంకపల్లిలో బీసీ కమ్యూనిటీ హాల్స్‌కు ఒకొక్కదానికి రూ. 15 లక్షల చొప్పున మొత్తం 14 కమ్యూనిటీ హాల్స్‌కు రూ. 2 కోట్ల 95 లక్షలు మంజూరయ్యాయయని తెలిపారు. కల్లూరు మండలంలో 85 సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ. 3 కోట్ల 99 లక్షల మంజూరయ్యాయి. అదే విధంగా కల్లూరు మండలంలో అంబేద్కర్‌నగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 40 లక్షలు, లింగాల, చంద్రుపట్ల, పేరువంచ, ఎర్రబోయినపల్లి, చన్నూరు, పెద్దకోరుకొండ, చిన్నకోరుకొండ, వెంకటాపురం, ఎద్దునారాయణ పురం, ముత్తారం, వెన్నవల్లి, హనుమాన్ తండా, కప్పల బంధంలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి కొకొక్క దానికి రూ. 25 లక్షల చొప్పున 16 కమ్యూనిటీ హాల్స్‌కు రూ. 4 కోట్ల 45 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. తల్లాడ మండలంలో 49 సీసీ రోడ్లకు రూ. 2 కోట్ల 15 లక్షలు మంజూరయ్యాయి. అదే విధంగా మండలంలో గొల్లగూడెం, పినపాక, తల్లాడ, నారాయణ పురం, మల్లవరం, కలకోడి, ముదునూరు, కుర్ణవల్లి, నూతనకల్లు, మిట్టపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హల్స్‌కు కొకొక్క హాల్‌కు రూ. 25 లక్షల చొప్పున మంజూర య్యాయి. పినపాక బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు, తల్లాడ బీసీ కమ్యూనిటీ హాల్‌కు రూ. 50 లక్షలు చొప్పున మొత్తం 12 కమ్యూనిటీ హాల్స్‌కు రూ. 3 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కల్లూరు మండలంలో లింగాల నుంచి చెన్నూరు మీదుగా పాత ఎర్రబోయినపల్లికి బీటి రోడ్ల నిర్మాణానికి రూ. 4 కోట్లు, వేంసూరు మండలంలోని మర్లపాడు నుంచి అమ్మపాలెం వరకు బీటి రోడ్ల నిర్మాణానికి రూ. 4 కోట్లు, తల్లాడ మండలం లోని మంగాపురం నుంచి నారాయణపురం వరకు బీటి రోడ్డుకు రూ. 2 కోట్ల 80 లక్షలు, కుర్ణవల్లి నుంచి పుణ్యాపురం వరకు రూ. 2 కోట్ల 10 లక్షలు, పెద్ద కోరుకొండ నుంచి పోచారం వరకు రూ. 2 కోట్లతో మొత్తం 5 బీటి రోడ్లుకు గాను రూ. 14 కోట్ల 90 లక్షలు మంజూరయ్యాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో స్టేడియం నిర్మాణం కోసం రూ. 5 కోట్లు, ఇతర అ భివృద్ది పనుల కోసం రూ. 3 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో పై అ బివృద్ది పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్టడీ మెటీరియల్ అందజేసిన రోటరీ క్లబ్

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈమేరకు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు విద్యార్థులకు సదరు పుస్తకాలను పంపిణి చేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కుటుంబాలు సహజంగా ఆర్థికంగా వెనుకబాటు కలిగిఉండే పరిస్థితుల్లో వారిని ప్రోత్సహించే లక్ష్యంతోనే స్టడీ మెటీరియల్ అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టడీ



మెటీరియల్‌ను ఉపయోగించి వార్షిక పరిక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. మొత్తం 65 మంది విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేసారు. కార్యక్రమ ంలో హెచ్ఎం పొడెం కాంతారావుతో పాటు పలువురు రోటరీక్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపితోనే రాష్టంలో అభివృద్ది సాధ్యం

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటైతేనే అన్ని రంగాలలో అభివృద్ది సాధ్యమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అన్నారు. ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమం అయోధ్యాపురం, రాములుతండ గ్రామాలలో నిర్వహించిన స్ట్రీట్‌కార్నర్ సభల్లో మాట్లాడారు. రాష్టంలోని బిఆర్ఎస్ ప్రభుత వ్ం తెలంగాణాను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, కుటుంబ పాలనతో స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నదని అన్నారు. ప్రజలు బిజెపిని ఆశీర్వదించి సుపరిపాలనను పొందాలని కోరారు. ఈ సభల్లో బిజెపి నాయకులు వల్లభ వెంకటేశ్వర్లు, చెల్పూరి వెంకన్న, వాంకుడోతు




మోతీలాల్, రాసమల్ల వెంకటేశ్వర్లు, మేర్గ మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

## సభ్యత్వ బీమా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం మండలంలోని చిన్నఎల్లాపురం, సీతానాగారం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సీతానాగారం గ్రామ శివారులో గతంలో వివిధ కారణాల నేపథ్యంలో ప్రమాదాలకు గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మంజూరైన పార్టీ సభ్యత్వ బీమా చెకు క్లను ఎమ్మెల్యే అందజేసారు. బావిలో పడి మృతి చెందిన ఉప్పోజు జయమ్మ, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చొప్పదండి సాంబయ్య, విద్యుద్ఘాతంతో మృతి చెందిన అంగోతు కిరణ్‌ల కుటుంబాలకు ఈ చెక్కులకు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేసారు. అదే విధంగా చిన్నఎల్లాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం మృతి చెందిన ఆవుల రాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.




## కారుణ్య నియామకాల ముఖాముఖి నిర్వహణ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఇల్లెందు ఏరియాలో మంగళవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులకు ముఖాముఖి నిర్వహించారు. ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులైన నలుగురికి పర్సనల్ విభాగంలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ నుంచి ఇద్దరు, ఏరియా వర్క్ షాప్ నుంచి ఇద్దరికి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించిన అన్ని వివరాలు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇంటర్వ్యూలు పూర్తయిన తర్వాత అందరికీ వైద్య పరీక్షల కొరకు పంపించి తర్వాత నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం వర్క్‌షాప్ విజయశేఖర్‌బాబు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, పి.కృష్ణ, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిస్వరూప్, సీనియర్ అసిస్టెంట్లు జి.రవి, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీని సందర్శించిన స.హ.చట్టం కమీషనర్



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిని, సోలార్ పవర్ ప్లాంట్‌ను మంగళవారం సమాచారం హక్కు చట్టం కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా జేకే ఉపరితలగని సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గుకు పుట్టిన ఇళ్లు అయినటువంటి ఇల్లెందు ఏరియాలోని ఉపరితలగనిని సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక వనరులు ఉన్నాయని వాటిలో బొగ్గు ఒకటని, బొగ్గు ఉత్పత్తి గురించి సామాజిక మాధ్యమాలలో మాత్రమే చూశానని, మొదటి సారి నేరుగా గని ప్రాంతాన్ని చూడటం చాల సంతోషమన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. తదుపరి ఏరియాలోని 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గని మేనేజర్ పి.పూర్ణచందర్, డిప్యూటీ మేనేజర్ ఆరెం వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మైనర్‌పై అత్యాచారం- పోలీస్‌కేసు నమోదు

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని ఓ తండాలో మైనర్‌బాలికపై అత్యాచారం జరిపిన సంఘటన వెలుగు చూసింది. సదరు బాలిక గర్భవతిగా బయటపడడంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. అత్యాచారానికి గురై గర్భం దాల్చిన బాలిక పరిస్థితి గురించి ఆ ప్రాంత వాసులు చైల్డ్ ప్రొటెక్షన్ వారికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు మండల అధికారులను అప్రమత్తం చేసారు. మంగళవారం తండాను సందర్శించిన అధికారులు దీనిపై వివరాలు సేకరించి భాధితురాలిని మహబూబాబాద్ సిడబ్ల్యుసి ముందు హాజరు పరిచారు. భాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతా ్యచార నిందితులను గుర్తించే దిశగా విచారణ చేపట్టారు.

# గ్రంథాలయాల తీరు మెరుగుచేశాం: చైర్మన్ దిండిగల

*అశ్వారావుపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
భద్రాద్రి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మంగళవారం స్థానిక మండల కేంద్రంలో ఉన్న గ్రంధాలయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉధ్యమకారుడు ముభారక్‌బాబా తో కలిసి దిండిగల కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతం కంటే ఇప్పుడు గ్రంధాలయాల పనితీరు బేషుగ్గా ఉందన్నారు. అదే క్రమంలో నేటి ఆధునిక ప్రపంచంలో



యువతకు అన్నివిధాలుగా జ్ఞాన సముపార్జనకోసం అన్ని గ్రంధాలయాలను అప్గ్రేడ్ చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 21 గ్రంధాలయాలలో కొద్దిగా సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవం ఐనప్పటికీ అందుబాటులో ఉన్న సిబ్బందితో లోటులేకుండా గ్రంధాలయాలను నడిపిస్తున్నామన్నారు. త్వరలోనే గ్రంథాలయ ఉపాధ్యాయుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాను పదవీకాలం చేపట్టిన నాటినుండి జిల్లా గ్రంధాలయాలను ఆధునీకరణ చేస్తునే ఉన్నానని అన్నారు. ఏదైనా చిన్న పాటి సమస్యలు ఉన్నప్పుడు తనదృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల కార్యదర్శి జుజ్జూరి వెంకన్నబాబు,సీనియర్ నాయకులు మందపాటి రాజమోహనరెడ్డి,పానుగంటి లక్ష్మణరావు,జుజ్జూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను అందించడంలో బిఆర్‌యస్ వైఫల్యం

*అశ్వారావుపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
స్థానిక మండల కేంద్రంలోని శక్తి కేంద్రాల వద్ద భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్‌కార్నర్ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ భూక్యా ప్రసాద్ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశానుసారం ఈ నెల 10 వతేదీనుండి 25 వతేదీ వరకు రాష్ట్రంలో



11 వేల స్ట్రీట్‌కార్నర్ సమావేశాలు జరపాలని ఆదేశించారని అన్నారు. దానిలో బాగంగానే అశ్వరావుపేటలో జరుగుతన్న సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ళునుండి విద్యార్ధులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వరకు ఏ పథకం కూడా సక్రమంగా అమలుకాలేదన్నారు. మోదీ ప్రభుత్వం గత 8 ఏళ్ళుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పేర్లు మార్చి వాటిని ప్రజలకు చేరవేస్తున్నాయన్నారు. రైతులకు భరోసా, బ్యాంకు రుణాలు వంటి పథకాలు కేంద్రప్రభుత్వం అందిస్తున్నావే అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెట్ట వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## బిటి రోడ్లను వేగవంతంగా పూర్తిచేయ్యాలి



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
యంల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు చొరవతో మంజూరు చేసిన మండలంలోని జమేదారు బంజర,గుర్వాయిగూడెం మద్యగల బిటి రోడ్డు నిర్మాణపనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను చూసుకోవాలని బిటి రోడ్ల కాంట్రాక్టరుకు అశ్వారావుపేట శాసనసభ్యులు మంగళవారం సూచించారు. ఈ మేరకు ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నాణ్యత లోపాలు ఉంటే సహించేది లేదన్నారు. ప్రజలకు అత్యంత అవసరమైన రోడ్లు, పాఠశాలలు, నీటి వసతులు, గృహ అవసరాలను తీర్చడమే బిఆర్‌యస్ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. క్వాలిటీ తో పనిచేసే వారిని అన్ని సమయాలలో ఆధరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, అబ్దుల్‌జిన్నా ఉన్నారు.

## మండల సమస్యలను పువ్వాడ దృష్టికి తెలియజేసిన కోపరేటివ్ చైర్మన్ రావు



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
స్థానిక మండల సమస్యలను రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళి వివరించారు, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు. ఈ మేరకు ఖమ్మంలోని తన నివాసంలో మంగళవారం కలిసి పలు మౌలిక సమస్యలను, తాజా రాజకీయ పరిస్థితులను వివరించారు. సమస్యల పరిష్కారం కోసం పువ్వాడ కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రావు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో ముష్టిబండ సర్పంచ్ బత్తినత తిరుపతిరావు, వేపూరి సురేష్,కూకలకుంట రవి, కెవి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలి - మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రకు అపూర్వ మైన స్పందన వస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆనాడు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం రాబందుల్లా దోచుకుంటున్నారన్నారు. పరిపాలన చేయమని ప్రజలు అధికారం ఇస్తే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. పరిపాలన ఫామ్ హౌస్‌నుంచి నడుపుతూ తెలంగాణను నవ్వులపాలు చేస్తున్నారని, రోజురోజుకు అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతుంటే వాటికి పరిష్కారం చేయాల్సిన బాధ్యత ఉన్నా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బుధవారం జనగామ జిల్లాలో జరిగే హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర దేవరుప్పుల నుంచి జనగామ జిల్లాలోకి ప్రారంభమవుతుందని కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**- పాలకుర్తిలో....:**

పాలకుర్తిలో జరిగే జోడు యాత్రకు విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగానికుమారస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్‌జోడోయాత్ర నేడు ఉదయం 8గంటలకు దేవరుప్పుల నుంచి ప్రారంభమవుతుందని, ధర్మాపురం విస్నూరు మీదుగా పాలకుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందనానన‌రు. సభకు నియోజకవర్గంలోని ప్రజలందరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, అశోక్ పాల్గొన్నారు.

## బండ ప్రకాష్‌ను కలిసిన నాగపురి కిరణ్

*బచ్చన్నపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*
బండ ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ మంగళవారం కలిసారు. రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమితులైన బండ ప్రకాష్‌ను బీఆర్ఎస్‌నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియచేశారు.




## గుర్రాలచెరువు సమస్యలను పరిష్కరించండి



*అశ్వారావుపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
స్థానిక గుర్రాల చెరువు గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకి మంగళవారం గుర్రాలచెరువుకి చెందిన దళిత ,యాదవ సంఘాల మహిళలు షుమారుగా 50మంది తన నివాసకేంద్రం ఐన దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెం లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత 40ఏళ్ళుగా ఒక్కసారి కూడా ఇక్కడి నివాసులకు ఇండ్ల స్థలాలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఒకే పూరిగుడిసెలో రెండుమూడు కుటుంబాల సభ్యులు కలిసి ఉంటున్నామన్నారు. కనీసం కొంతమంది నిరుపేదలనైనా గుర్తించి ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలలైనా మంజూరి చెయ్యాలన్నారు. అదేవిదంగా ప్రభుత్వ రేషన్ దుకాణం కూడా లేదన్నారు.పాఠశాల విద్యార్ధులకు త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, డ్రైనేజి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. వర్షాకాలంలో బురదనీరు, డ్రైనేజి నీరు ఇళ్ళలోకి వస్తుందని తెలిపారు. వెంటనే స్పందించిన మెచ్చా అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన ఏర్పాట్లను చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కలపాల సరస్వతి,శ్రీను,చంద్రు రాము,నాగు,సంకురాత్రి సతీష్, దళిత, యాదవ మహిళలు పాల్గొన్నారు.

## యంయల్‌ఏని కలిసిన తహశీల్దార్



*అశ్వారావుపేట రూరల్ ,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*
దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెం లో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుని మంగళవారం అశ్వారావుపేట తహశీల్దార్ విల్సన్‌రాజు మర్యాధపూర్వకంగా కలిశారు.యంల్‌ఏను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం గుర్రాల చెరువు నివాసులు రేషన్‌కోసం అశ్వారావుపేట పట్టణకేంద్రానికి రావాల్సి వస్తుందని, తక్షణమే గుర్రాల చెరువులో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ని ఆదేశించారు.

## జేసీబీ దొంగల అరెస్ట్. రెండు జేసీబీలు స్వాదీనం -వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం

*జనగామ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*
జేసీబీలను దొంగతనం చేసిన నిందితుడిని జనగామ పోలీసులు అరెస్టు చేసినట్లు డీసీపీ పి.సీతారాం తెలిపారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీబీ నిందితుల వివరాలను వెల్లడించారు. హర్యాన రాష్ట్రం లోహిన్గా కలాన్ గ్రామంకు చెందిన ఎండి.సాల్వే బతుకుదెరువుకోసం 12సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి జేసీబీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో గత కొంతకాలంగా ఎక్కడ పనిదొరకకపోవడంతో చత్తీస్‌గడ్ రాష్ట్రంలో జేసీబీ డ్రైవర్‌గా పనిలో చేరారు. అక్కడ పనిచేసిన యజమాని సరైన జీతం ఇవ్వకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడం ఇబ్బందిగా మారినందున ఎలాగైనా డబ్బులుసంపాదించాలనే ఉద్దేశంతో చత్తీస్‌గడ్ రాష్ట్రంలోనే బీజాపూర్‌లో పనిచేసిన యజమాని వద్దనుంచి ఇద్దరు ఆ జేసీబీ వాహనాన్ని దొంగిలించి జనగామకు తీసుకవచ్చి జనగామ చుట్టు పక్కల జేసీబీ నడిపేవారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగానికి పరాకాష్ట

**-ప్రారంభానికే ముందే శిథిలావస్థకు చేరుకున్న వైకుంఠధామం**
**-నాణ్యత లోపించిన పనులు...నిరుపయోగంగా మారిన వైనం**







కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేసే క్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలకు ఎంపిక చేసిన పనులు ఆలోచన లేకుండా ఉండటంతో నేడు పలు పంచాయతీలలో పూర్తి అయిన వైకుంఠధామంతో పాటు ఇతర సదుపాయాలు నిరుపయోగంగా మారాయి. గత కొన్ని నెలల క్రితం సింగరేణి మండలంలో నిర్మాణం పూర్తి చేసుకున్న వైకుంఠదామాలలో పర్యవేక్షణ లేకపోవడంతో ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరుకున్న వైనమిది. లక్షలాది రూపాయలు వ్యయం చేసి ప్రజలకు ఉపయోగపడాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నేడు అధికారుల పర్యవేక్షణ కొరవడిన క్రమంలో నాణ్యమైన నిర్మాణాలు జరగకపోవడం, నిర్మించిన కొన్ని రోజులకే నిరుపయోగంగా మారిన సంఘటన సింగరేణి మండలం చినమడెం పల్లి పంచాయతీలో చోటుచేసుకుంది. చిన్న మడెంపల్లి పంచాయతీలో రూ. 10లక్షలకు పైగా వ్యయంతో కొన్ని నెలలు క్రితం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వైకుంఠదామాన్ని నిర్మించారు. అసంపూర్తిగా చేసిన పనులతో పాటు నాణ్యత లోపించిన కారణంగా నిర్మాణం చేపట్టిన కొన్ని నెలల వ్యవదిలోనే కట్టిన గోడలకు పగుళ్ల రావడంతో ఈదురుగాలులతో పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయాయి. వాటికి సంబంధించి నెలలు దాటుతున్నా ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు. స్మశానవాటిక ఆవరణలో ఒక బోరు ఏర్పాటుచేసారు అది కూడా ఉపయోగంలోకి రాలేదు, ఇకపోతు పరిసరాలు అధ్వాన్నంగా మారాయి. ఎందుకు వైకుంఠదామం నిర్మాణం ఇక్కడ పూర్తి చేసారో ఇప్పటికీ అర్థంకాని విషయం. గ్రామం కిలో మీటరు దూరంలో ఉన్న క్రమంలో ఇక్కడికి అంత్యక్రియలకు ఎవరూ రావటంలేదు. ఇంత వ్యయం చేసినా ప్రభుత్వం కూడా మరమ్మత్తుల విషయం పట్టించుకోకపోవడం విచారకరం. ఇదే పరిస్థితి మండలంలోని పలు పంచాయతీల్లో నిర్మాణాలు పూర్తి అయినా వాటి వినియోగం మాత్రం నోచుకోలేదు, విద్యుత్,నీటి సరఫరాలేక నిర్మించిన వైకుంఠదామాలు నిరుపయోగంగా మారాయి. స్తానిక గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా అధికారులు స్థలాల ఎంపిక విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు ఇప్పటికైనా మండల అధికారులు చినమడెంపల్లి వైకుంఠధామం మరమ్మత్తులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోఉండేవిధంగా చర్యలు తీసుకోపోవడంతోపాటు మండలంలోని నిరుపయోగంగా ఉన్న వైకుంఠదామాలను ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి





కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14

సమాచారం కోసం ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ గుగులోతు శంకర్‌నాయక్ కోరారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం సిం హాచలం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో తప్పనిసరిగా సమాచారంతో కూడిన నోటీసు బోర్డులను ఏర్పాటుచేయాలని సూచించారు తగు సమాచారం కోసం ఆర్టీఐ ద్వారా వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని పొందవచ్చన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నవారికి 30 రోజులలో ఆయా శాఖల అధికారులు సమాచారం అందివ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు ఉంటుందన్నారు వివిధ శాఖలకు సంబంధించి పలు సెక్షన్లకు సంబంధించిన వివరాలను అందజేసారు ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ తూమాటి శ్రీనివాస్, కారేపల్లి ఎస్ఐ పి రామారావు, ఎంపివో రాజారావు, ఆర్ఐ నరసింహారావు, దుర్గా ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శంకర్‌నాయక్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కంటి వెలుగు ప్రజలకు ఒక వరం: ట్రైనీ కలెక్టర్ రాధికా గుప్త

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**



వైరా, ఫిబ్రవరి14,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ కలెక్టర్ ఐఏఎస్ రాధికా గుప్త సూచించారు. వైరా మండల కేంద్రంలోని రెబ్బవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. వృద్దులకు దృష్టిలోపం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం ఒక వరం అని ఆమె అన్నారు. తప్పనిసరిగా ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్థులు హాజరు ఇప్పటివరకు ఎంతమందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని డేటా ఎంట్రీ కంటి అద్దాల పంపిణీ తదితర అంశాలను వివరాలను కంటి వైద్యనిపుణులు, ఆప్తాల్మిక్ వుంద్రు శ్యామ్‌బాబును ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ నెల9వ తారీఖు నుండి 22వ తారీఖు వరకు 12 రోజులపాటు కంటి పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఆరు రోజులుగా రెబ్బవరం గ్రామంలో 750 మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, 252 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా వారికి అందించాల్సి ఉందని ఆయన తెలిపారు. అనంతరం మండలంలోని గొల్లపూడి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహిస్తామని తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించి శ్యామ్‌బాబు సేవలను కలెక్టర్ అభినందించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో రెబ్బవరం ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నల్లమల బాంధవిచౌదరి, సూపర్‌వైజర్ డాక్టర్ అనంతరాములు, డేటా ఎంట్రీ డిఈవో పి.కిరణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఉమాజ్యోతి, ఆశా వర్కర్లు ఎస్.రూన్ని, ఎస్.భవాని, వి.కోటేశ్వరి, వై.యశోధ, వి.రజిని, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్ధికి సహకరించాలి : సర్పంచ్‌లు



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14

సింగరేణి మండల నూతన తాహశీల్దార్‌గా విధులు చేపట్టిన తూమాటి శ్రీనివాసరావును మంగళవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బుక్యా రంగారావు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించే క్రమంలో ఎంఆర్ఓ సహకరించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, పంచాయతీ అధికారి రాజారావును కలిసి వినతిపత్రం అందజేసారు. గడచిన 8 నెలలుగా గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను పై అధికారులతో చర్చించి సత్వరమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక మంది సర్పంచ్‌లు వివిధ పనులకు సంబంధించి అప్పులుగా తీసుకవచ్చి పనులు పూర్తి చేసినా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, సక్రునాయక్, మొగిలి ఆదినారాయణ, ఎట్టి రజినీ రామారావు, అజ్మీర అరుణ, కెలోతు స్వప్న సూర్యకుమార్, ఇంద్రజ్యోతి, మోహన్ పద్మా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద మంగళవారం విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు వెంకటాచారితో కలిసి మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాదాకరమన్నారు. 2008లో స్వర్గీయ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పారామెడికల్ బోర్డు ద్వారా గ్రామీణ వైద్యులను గుర్తించి 429 జీవో విడుదల చేసినట్లు చెప్పారు దీనికనుగుణంగా కొంతమందికి ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ ఇచ్చారన్నారు. అయితే సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు గ్రామీణ వైద్యులను గుర్తిస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని విచారం వ్యక్తం చేసారు. ఈ నెల 26న ఖమ్మం జిల్లా కేంద్రంలో కిష్టా ఫంక్షన్ హాల్‌లో జిల్లా మహాసభ జరుగుతుందన్నారు ఈ సభకు రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపి నామా నాగేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతిలతో పాటు పలువురు హాజరవుతారని చెప్పారు. గ్రామీణ వైద్యులు జిల్లా మహాసభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారపోగు సుదర్శన్, మణికుమార్, కృష్ణ,వెంకటేశ్వర్లు, రామారావు, నాగేందర్, బ్రహ్మం, దేవరాజ్, కొండలరావు, రమేష్, కొండలరావు, చంద్రారెడ్డి, జి వెంకటరామయ్య, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

*కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

కల్లూరులోని పుల్లయ్య బంజర రోడ్డులో గల శివాలయం, చిన్నకోరుకొండిలో గల భ్రమరాంబ శివాలయం, చెన్నూరు శివారు రావికంపాడులో గల గంగ దేవుళ్ళు దేవాలయం, కనకగిరి శివాలయం కల్లూరు పెద్ద చెరువు కట్టపై ఉన్న శివాంజనేయస్వామి దేవాలయం, ఎన్ఎస్పి క్రాస్ రోడ్‌లో ఉన్న వీరభద్రస్వామి దేవాలయంలలో ఏర్పాట్లను ఆలయ ఈఓ ఎస్‌విడి ప్రసాద్, ఆలయ కమిటీతో పాటు సిఐ హనూక్, ఎస్ఐ పి. రఘు పరిశీలించారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా సౌకర్యాలు పరిశీలన



ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశీలిస్తున్నారు.




## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉద్యోగ శిక్షణ

*పెనుబల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఐటిసి – ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉద్యోగ శిక్షణ కల్పించి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐటిసి – ప్రథమ కోఆర్డినేటర్ ఎన్. వెంకటరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 – 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి 8, 9, 10, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లమా చదువుకున్నటువంటి అభ్యర్థులకు అవకాశం ఉందని, భద్రాచలంలో గల శిక్షణా కేంద్రంలో మహిళలకు బ్యూటీషియన్ రంగంలో, బూర్గంపాడులో గల శిక్షణా కేంద్రంలో పురుషులకు ఎలక్ట్రీషియన్ రంగంలో ఉచిత శిక్షణనిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్, భోజన సదుపాయం కలదని, స్టడీ మెటీరియల్, బ్యాగ్స్ అందించబడుతాయని, అన్ని కులాలవారు అర్హులని, ఆశక్తిగల వారు తమ జిరాక్స్ సర్టిఫికేట్‌తో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 91776 41543ను సంప్రదించాలని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని కోరారు.

## పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



*సత్తుపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:*

పదవతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సధాశివుని పాలెం గ్రామ పెద్ద చీకటి సత్యనారాయణ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ. 7500 విరాళంగా అందజేసి స్టడీ మెటీరియల్‌ను మంగళవారం వితరణంగా అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. అజయ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం జరిగింది. సధాశివునిపాలెం సర్పంచ్ తుంబూరు సరస్వతి, వైస్ చైర్మన్ కాలినేని వెంకటేశ్వరరావులు గ్రామ పెద్ద చీకటి సత్యతనారాయణ అందజేసిన స్టడి మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని, నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు ఎన్. నర్సయ్య మాట్లాడుతూ విద్యాదానం అన్ని దానాల కన్న గొప్పదని కొనియాడారు. 10 కి 10 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేలు ఇస్తామని ఆళ్ల రమేష్, హెచ్ఎం అజయ్ కుమార్ రూ. 5 వేలు, చీకటి సత్యనారాయణ రూ. 10 వేలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుమ్మూరు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నర్సయ్య, మదినరావు, నాగేశ్వరరావు, కుమారి, శ్రీదేవి, వెంకటేశ్వరరావు, ఆసీఫ్, సంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ తనిఖీచేసిన ఎన్‌పీడీసీఎల్ సీఎండి

*రఘునాథపల్లి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*

ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాలరావు రఘునాథపల్లి సబ్ డివిజన్, సెక్షన్ ఆఫీస్, ఈఆర్వో ఆఫీసులను, రఘునాథపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. సీఎండి గోపాలరావు మాట్లాడుతూ రైతులకు అందిస్తున్న 3ఫేజ్ సరఫరా తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫీల్డ్ పరిశీలన రిజిష్టర్, వర్క్ కేటాయింపు రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. 33/11కెవి పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరులను తెలుసుకున్నారు. అందరు హెడ్‌క్వార్టర్‌లోఉండాలని, సమర్థవంతంగా పనిచేయాలని, వినియోగదారులకు ఎటువంటి ఆటంకం లేకుండా సరఫరా అందించాలని కోరారు.

## ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు, పరామర్శలు..



*కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

కల్లూరు మండలం సంజీవయ్య కాలనీలో దామాల విజయ్‌భాస్కర్ కుమార్తె సుచరిత–శ్రీనివాస్ వివాహ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యానగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వల్లం రామదాస్ గుండె శస్త్ర చికిత్స చేయించుకోగా ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఖాన్‌ఖాన్‌పేట



ఏరియాకు చెందిన అచ్చన యాదగిరి ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి పడి వెన్నుపూసకు శస్త్ర చికిత్స చేయించుకోగా ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెట్పీ కోఆప్షన్ ఎండి. ఇస్మాయిల్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, నాయకులు దేవరపల్లి భాస్కర్‌రావు, మేకల కృష్ణ, ఎంపిసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, డైరెక్టర్ అజ్మీరా జమలయ్య, పోట్రు కిరణ్, నీలాద్రి డైరెక్టర్ బానోత్ బాలు, రామవరపు ప్రసాద్, ఏనుగుల అంజి, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, ఆలయ డైరెక్టర్ మల్లాది బసవయ్య, గొర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి : ఏసిపి

*సత్తుపల్లి, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:*



డివిజన్ పరిధిలో శాంతి భద్రతలు పరిక్షించడంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు నూతనంగా బాధ్యలు స్వీకరించిన ఏసీపీ బొజ్జా రామానుజం చెప్పారు. శాంతి భద్రతల విషయంలో డివిజన్‌లో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమకు సహకరించాలని, తాము కూడా ఫ్రెండ్లీ పోలీస్‌లా వ్యహరిస్తూ ప్రజలతో తత్సంబంధాలు కొనసాగిస్తామన్నారు. ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రామానుజంను మంగళవారం ప్రభాతవార్తకు పలు విషయాలు వివరించారు. మహిళలపై ఈ విధమైనటువంటి అగాయిత్యాలు, అన్యాయాలు జరగకుండా షీ టీమ్స్ ఏర్పాటు చేసి వారికి భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉన్న దృష్ట్యా యువతీ, యువకులు చెడు మార్గాలవైపు మళ్లకుండా హైస్కూల్ స్థాయి నుంచి ఇంజనీరింగ్ కళాశాల స్థాయి వరకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీతో స్మార్ట్‌ఫోన్లు వస్తున్న మూలంగా ఈ ఫోన్‌ల వల్ల మంచి ఉన్నప్పటికీ చెడు మార్గం వైపుగా ప్రేరేపితమై యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ ఫోన్ ల వినియోగం పట్ల కూడా తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఈ సదస్సుల ద్వారా వారి జీవితాలను మంచి బాటలో నడిపించిన వారిమవుతామన్నారు. యువత డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల వైపు వళ్లి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నందున కళాశా లలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో రహదారుల భద్రత, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. సత్తుపల్లిలో ట్రాఫిక్ నియంత్రణపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



*తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటి పరిధిలో ఇటీవల అనారోగ్యం చెందిన ఇనపనూరి మాణిక్యం కుటుంబానికి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి మంగళవారం రూ. 50 వేలు ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. సొసైటీలో ఋణం పొందిన ప్రతి సభ్యుడికి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రతి సభ్యుడికి సొసైటీ నుండి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తామని తెలిపారు. సొసైటి నుండి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తామని తెలిపారు. సొసైటిలో ఋణాలు తీసుకున్న రైతులం దరూ సకాలంలో వడ్డీచెల్లించి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే సొసైటి పరిధిలో నూతన సభ్యులకు ఋణాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి ఒగ్గు నరసింహారెడ్డి, ఇనపనూరి పుల్లయ్య పాల్గొన్నారు.

## మాదిగల సత్తా చాటాలి



*తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

రాబోయే ఎన్నికల్లో బిజేపిను రాజకీయంగా సమాధి చేసి మాదిగల సత్తా చాటుతామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇసినేపల్లి అశోక్ మాదిగ అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇసినేపల్లి అశోక్ మాదిగ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్‌పి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బిసి జనగణన, బిసి జనాభా అనుగుణంగా రిజర్వేషన్ల పెంపుదల లాంటి దేశంలో అత్యంత ప్రధానమైన సమస్యలు ఉన్నప్పటికీ బిసి కుల వ్యక్తిగా ప్రధాని పీఠంపై కూర్చుని ఆయా జాతుల ప్రజలకు ఒరగపెట్టిందేమీలేదని అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాబోయే ఎన్నికల్లో బిజేపిను రాజకీయంగా సమాధి చేసి, మాదిగల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కత్తి సాయి మాదిగ, మండల నాయకులు తడికమళ్ళ పుల్లారావు మాదిగ, మారెంపూడి రవీంద్ర మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు మారెంపూడి శ్రీనివాస్ మాదిగ, అజయ్‌నాయక్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎస్ఈ

*కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



కల్లూరులోని జూనియర్ కళాశాల ఆవరణలో రూ. 3.40 కోట్లతో నిర్మిస్తున్న మినీ స్టేడియం, కల్లూరు టూ లక్ష్మీపురం రూ. 1.15 కోట్లతో నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పంచాయితీ రాజ్ ఎస్ఈ సుదర్శన్‌రావు, ఈఈ చంద్రమౌళి పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్మించి నాలుగు కాలాలపాటు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఉండాలని నాణ్యంగా నిర్మించి ప్రజలకు సహకరించాలని కోరారు. అదే విధంగా నాణ్యతలో లోపాలుంటే సహించేది లేదని గుత్తేదారులకు హెచ్చరించారు. స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించి నాణ్యంగా నిర్మించేందుకు కృషిచేయాలని సలహాలు, సూచనలు, స్థానిక అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్, డిఇ రాంబాబు, ఎఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# తెలంగాణలో అవినీతి నియంత కుటుంబ పాలన రాజ్యమేలుతుంది

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణాలో అవినీతి నియంత కుటుంబ పాలన రాజ్యమేలుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సామాన్యుల సంక్షేమం భద్రత లక్ష్యంగా పనిచేస్తుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ అవినీతి



నియంత పాలనలో నడుపుతున్నదని విమర్శించారు. నరేంద్రమోడీ పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని దేశవ్యాప్తంగా ప్రతి పౌరునికి బ్యాంకు ఖాతా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్న మోడీ జన్‌ధన్ ఖాతాల పేరుతో పేదలందరితో బ్యాంకు ఖాతాలు తెరిపించి తక్కువ ప్రీమియంతో ప్రమాదబీమా, జీవిత బీమాను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోడీ ది అన్నారు. స్వచ్ఛభారత్ క్రింద గ్రామాలలో పేద ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంజా శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేకా సంతోష్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, బీజేపీ బచ్చోడు నాయకులు ఉపేందర్, గోవర్ధన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రం

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** తిరుమలాయపాలెం లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంగళవారం స్థానిక జర్నలిస్టులు తహశీల్దార్ డి పుల్లయ్యకు వినతిపత్రం మంగళవారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు యాజమాన్యాలు ఏలాంటి వేతనాలు చెల్లించటం లేదని మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారని వారికి వెంటనే ఇండ్ల స్థలాలు



కేటాయించాలని కోరారు. ఇటీవల కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఖమ్మం పర్యటనలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికైనా అధికారులు వర్కింగ్ జర్నలిస్టులకు మహ్మదాపురం గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్ 189లో ఇండ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని మంగళవారం మండల తహశీల్దార్ డి పుల్లయ్యకు జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్తా పత్రిక రిపోర్టర్ మేకల నాగరాజు, మన పత్రిక రిపోర్టర్ పప్పుల శ్రీను, అక్షర విజేత రిపోర్టర్ విజయ్‌కుమార్, పెన్ పవర్ పత్రికా రిపోర్టర్ కొలిశెట్టి వేణు, సూర్య రిపోర్టర్ ఎల్ ప్రవీణ్‌కుమార్, గొర్రెపాటి శ్రీశైలం జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహన సదస్సులు విజయవంతం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లి, చెరువుమాధారం, బుద్దారం, మంగాపురంతండా గ్రామాల లోని హెల్త్ వెల్నెస్ సెంటర్‌ల నందు స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సులను విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులలో స్క్రీనింగ్, జంబార్డ్యాన్స్, యోగా, క్యాన్సర్ పై అవగాహన, సంక్రమిక, అసంక్రమిత వ్యాధుల పట్ల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, పిహెచ్‌సి హెచ్ఇవో వీరన్న, అనూష, ఎంఎల్‌హెచ్‌పిలు ఏ.సుగుణ, బి.ఉమ, ఉమామహేశ్వరీ, ఏ.సంధ్యారాణి, హెచ్‌వి తిరుపతమ్మ, ఎంపిహెచ్ఏ జ్యోతి, శ్రీదేవి, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో దారుణం -బావను మరదలు చంపిందని తండాలో చెప్పుదండాలతో ఊరేగింపు -పోలీస్ స్టేషన్‌లో 11మందిపై కేసు నమోదు

**డోర్నకల్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** ఇటీవల మున్సిపాలిటీ శివారు ప్రాంతంలోని మున్నేరువాగు సమీపాన ఆలయం వద్ద ఈ నెల 10న గుర్తుతెలియని శవం పూర్తిగా కాలిన గాయాలతో ఉండడం ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి అనుమానాస్పద కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా మంగళవారం డోర్నకల్ మున్సిపాలిటీ శివారు సిగ్నల్‌తండాకు చెందిన బానోత్ జగన్‌అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు చంపినట్లు మండలంలో చర్చ జరిగింది. ఈ నేపథ్యంలోనే గత కొద్దిరోజుల క్రితం జగన్ సోదరుడు గోపి మృతిచెందగా అతని భార్య విదానాలు బాగాలేకపోవడంతో పలుమార్లు జగన్ మందలించారు. ఈనేపథ్యంలోనే ఒ ఇద్దరి సహకారంతో తమ్ముడు గోపి భార్య అన్న జగన్‌ను హతమార్చిందనే అనుమానంతో సిగ్నల్‌తండాలో మృతుడు జగన్ మరదలకు చెప్పుల దండా వేసి ఊరేగించారు. దీంతో ఆ ప్రాంతం అంతా చర్చనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న పోలీసులు 11మందిపై కేసునమోదు చేసి విచారణ చేస్తున్నామని సిఐ వెంకటరత్నం తెలిపారు.

# ఘన్‌పూర్‌ను గబ్బుచేసిన ఎమ్మెల్యే రాజయ్య

## - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :** నియోజకవర్గాన్ని గబ్బుచేసిన ఘనత ఎమ్మెల్యే రాజయ్యకు దక్కుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు విమర్శించారు. మంగళవారం బీరప్ప గుడివద్ద బీజేపీ శక్తి కేంద్రం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో విజయరామారావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలుకాని హామీలనిస్తూ ఎనిమిదేళ్లనుంచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు



లక్షన్నర కోట్లు కేటాయించి కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును కేసీఆర్ తన ఖజానా నింపుకున్నాడని ఆరోపించారు. ఆనాడు సోనియా గాంధీ, దివంగత మంత్రి సుష్మస్వరాజ్‌లను బతిమిలాడి తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాపలా కుక్కలా ఉంటానని దళితున్ని సీఎం చేస్తానని తానే సీఎం అయ్యాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు పంపిసునతన్న నిధులను అందకుండా కేసీఆర్ కుట్రలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య దళితబంధు పేరిట ఒక్కొక్కరివద్ద రెండులక్షల కమీషన్లు తీసుకున్నాడని ఆరోపించారు. కమిషన్ తీసుకున్న రాజయ్య దళితబంధు ఇవ్వలేదని బాధితులు తనకు చెప్పారన్నారు. మోడీ వల్లనే దేశరక్షణ ఉంటుందని, అందుకే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని కేసీఆర్‌కు, ఎమ్మెల్యే రాజయ్యకు తగిన గుణ పాఠం నేర్పాలని కోరారు. కార్యక్రమంలో రడపాక పవన్, గట్టు కృష్ణగౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, ముప్పిడి అంజి, బాస్కుల ఆరోగ్యం, కొలనుపాక శరత్‌కుమార్ పాల్గొన్నారు.




## మహ్మదాపురం 189 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కాపాడండి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని 189 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మహమ్మదాపురం గ్రామ పంచాయితీ శివారు బోడతండాకు చెందిన బోడ రవి తహశీల్దార్‌కు వినతిపత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా 189 సర్వే నెంబర్‌లో ఖమ్మం, వరంగల్ జాతీయ రహదారి వెంబడి రూ. కోట్లు ప్రభుత్వ భూమి కొందరు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టాలని, వాటిని తొలగించడంతో పాటు మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహమ్మదాపురం గ్రామానికి చెందిన గార్ల కృష్ణ అనే వ్యక్తి మాదిరిపురం స్టేజీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసం ఏర్పరచుకొని భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనిపై చర్య తీసుకోవాలని తహశీల్దార్ డి పుల్లయ్యను కోరారు.

## మన ఊరు మన బడి పనులు పరిశీలన



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మౌళిక వసతులు తరగతి గదుల్లో అవసరమగు సౌకర్యాల దృష్ట్యా ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల అభివృద్ధికి రూ. లక్షలు కేటాయించగా ఆ పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని పిండిప్రోలు, జల్లెపల్లి, పాతర్లపాడు,సుబ్లేడు గ్రామాల్లో ఆమె పనులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత విద్యాకమిటీ చైర్మన్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, మన రూరు మన బడి ఇన్‌చార్జీ ఏఈ శ్రీకాంత్, విద్యాకమిటీ చైర్మన్ పరికపల్లి చంద్రశేఖర్, పప్పుల ప్రసాద్, హైస్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మనఊరు-మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మార్చి 31వ తేదీలోగా మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, లేనిచో నిధులు మురిగి పోతాయని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మన ఊరు-మనబడి కార్యక్రమం పనుల పై సమీక్షా సమావేశం స్థానిక ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి వజ్జ రమ్య మాట్లాడుతూ మనఊరు-మనబడి పనుల నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్‌ప్రసాదు, ఏఇ దేవేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విద్యా కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**ఇంటింటికి మోటార్ సైకిల్‌పై స్వయంగా వెళ్ళి అందజేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**రెండు రోజుల పాటు 202 చెక్కులకు గాను రూ. 2కోట్లు విలువైన చెక్కులు పంపిణీ**

**తొలిరోజు 98 చెక్కులకు గాను రూ. 98లక్షలు పంపిణీ**

**తమ ఇంటికే చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః

ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 2,3వ పట్టణంలో మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కును ఆయా డివిజన్‌లోని లబ్ధిదారుల కుటుంబాలకు మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెక్కులను స్వయంగా మోటార్ సైకిల్‌పై వెళ్ళి పంపిణీ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మంజూరైన 202 చెక్కులను 2రోజుల పాటు పంపిణీ చేయాలని తెలిపారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఉదయం 2వ టౌన్ మధ్యాహ్నం, 3వ టౌన్‌లో మొత్తం 98చెక్కులకు గాను రూ. 98లక్షలు విలువైన చెక్కులను మోటార్ సైకిల్ పై ర్యాలీగా



వెళ్ళి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఆయా లబ్ధిదారులకు మంజూరైన రూ. లక్ష చెక్కుతో పాటు చీర, పండ్లు అందజేశారు. దీంతో లబ్ధిదారులు తమ వద్దకే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



తెలంగాణ ప్రభుత్వం పెద ఇంటి ఆడపిల్ల కుటుంబ ఆర్ధిక ఇబ్బందులు పడొద్దు అనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకుని నిరవధికగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏలాంటి సంక్షోభం వచ్చిన నేటి వరకు సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా పథకాలు వచ్చేలా చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌కి మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ధరఖాస్తు చేసుకున్న వెంటనే చెక్కులను విడుదల చేసినందుకు లబ్ధిదారుల కుటుంబాలు ప్రభుత్వంకు రుణపడి ఉండాలన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లాంటి పతకాలు దేశంలోని ఎక్కడ లేవని, ఇచ్చే ధైర్యం కూడా చెయ్యలేరని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఆదర్శమని అన్నారు.

# నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి

**- నాణ్యతతో పాటు బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:

సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఆహారభద్రత చట్టం ప్రకారం విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని, కమిటీలో చరినచంచిన అంశాలను తప్పక పాటిం చాలని, కమిటీ విధులను కలెక్టర్ వివరించారు. ఆహార భద్రత చట్టం ప్రకారం సంక్షేమ హాస్టళ్లతో



పాటు ప్రభుత్వం ఆహారం అందించే అన్ని శాకలు విజిలెన్స్ కమిటీ పరిధిలోకి వసానతయని అన్నారు. నాణ్యతతో పాటు బియనయం సక్రమంగా పంపిణీ జరిగే విధంగా చూడాలని, రేషన్ బియ్యం తీసుకోవడానికి బయోమెట్రిక్ రాని లబ్ధిదారుల జాబితా తయారు చేసి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయోమెట్రిక్ రాని వారికి సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ ద్వారా బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. సాంకేతిక పరమైన సమస్యలుంటే కమిషనర్ దృష్టికి తెచ్చి పరిష్కారానికి చరనయలు చేపట్టాలని సూచించారు. అవకతవకలకు పాల్పడుతున్న డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేయాలని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా చేపడుతున్న బియ్యం ప్రజలకు సక్రమం గా సరఫరా జరిగేలా పరిశీలన చేయాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేయా లని, సంక్షేమ హాస్టళ్లలో మెనూ పాటించాలని అన్నారు. ఆహార తనిఖీలు నిర్వహించాలని, నూతన రేషన్‌కార్డులు జారీ కోసం పౌర సర ఫరాల శాఖ కమిషనర్‌కు నివేదిక పంపాలని అన్నారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో స్టాక్ పరిశీలన చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయా లన్నారు. విద్యార్థులకు నాణ్య తలేని ఆహారం పెట్టవద్దన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, సంక్షేమాధికారి లెనీనా, పౌర సరఫరాల శాఖ డీఎం త్రినాథ్‌బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవి పాల్గొన్నారు.

## గుర్తింపు కలిగిన సంస్థల నుంచి మాత్రమే రుణాలు తీసుకోవాలి: కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:

ప్రజలు గుర్తింపు కలిగిన నియంత్రిత సంస్థల నుంచి మాత్రమే రుణాలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం ఐడీవోసీ కలెక్టర్ ఛాంబర్‌లో భారతీయ రిజర్వు బ్యాంక్ వారిచే ప్రజాహితం కోసం జారీ చేసిన గోడపత్రికలను అదనపు కలెక్టర్ వెకంటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. ప్రతీ ఒక్కరూ పొదుపు పాటించాలని, ఏమైనా కొనుగోలు చేసే ముందు ప్రణాళిక అవసరమని అన్నారు. అవసరం మేరకు మాత్రమే ఖర్చు చేయాలని, పొదుపు చేసే అలవాటు చేసుకోవడం వల్ల ఆర్ధిక ఇబ్బందుల బారిన పడకుండా ఉండగలమని అన్నారు. ప్రతీ ఒక్కరు



సంపాదనలో కొంత భాగాన్ని భవిష్యత్ అవసరాలకు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రామిరెడ్డి పాల్గొన్నారు.



## సీతమ్మసాగర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

అశ్వాపురం, ఫిబ్రవరి14, ప్రభాతవార్త.

టిపిసిసి అధ్యక్షులు, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం ఆయన బట్టీలగుంపు, అమ్మగారిపల్లి పంచాయతీలలో సీతమ్మ సాగర్ ప్రజెక్టుకింద భూములు కోల్పోయిన రైతులతో



మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో పోడు సాగుచేసుకుంటున్న కొంతమంది గిరిజనులు భూములు కోల్పోయామని రేవంత్‌రెడ్డికి తెలియజేయగా స్పందించిన ఆయన అక్కడినుండే చరవాణిలో అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుతో మాట్లాడగా విషయం ప్రభుత వ్వం దృష్టికి తీసుకెళ్ళినట్లు పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యాసంగి వరినాట్లు వేస్తున్న కూలీలతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి స్వయంగా వరినాటు వేశారు. మిర్చిరైతులు వారి సమస్యలను వివరించగా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, వారు సంపాదన మీద దృష్టి సారించారు తప్ప పేదలకు చేసిందేమీలేదన్నారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వస్తే తప్ప పేదలకు న్యాయం జరగదన్నారు. యాత్రలో మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర, మలుగు ఎమ్మెల్యే సీతక్క, ధనసరి సూర్య, పోలెబోయిన శ్రీవాణి, గాదె కేశవరెడ్డి, బట్టా విజయ్‌గాంధీ, బట్టా సత్యనారాయణ, ఒరుగంటి బిక్షమయ్య, వందలాదిగా యూత్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

**- హాజరుకానున్న 9379 మంది విద్యార్థులు**

**- అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఇటర్మీడియట్ అధికారి సులోచనరాణి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 – ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణపై మంగళవారం ఆమె షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 61 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు దశలకు జరిగే ఈ ప్రాక్టికల్ పరీక్షలకు ఒకేషనల్ కోర్సు చదువుతున్న మొదటి సంతవ్సరం విద్యార్థులు 2363 మంది, ఒకేషనల్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 1943 మంది, అదే విధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జనరల్ విద్యార్థులు 5073 మంది కలిపి మొత్తం 9379 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు రాస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహననం 12 గంటల వరకు, తిరిగి మద్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. మూడు దశలుగా పరీక్ష నిర్వహించనున్నామని, మొదటి దశ ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు, రెండవ దశ 21 నుంచి 25వ తేదీ వరకు, మూడవ దశ 26 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు ఉంటుందని చెప్పారు. పరీక్ష నిర్వహణ కోసం రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, జిల్లా స్థాయిలో ముగ్గురు అధికారులు, 16 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 27 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు విధులు కేటాయించినట్లు చెప్పారు. విద్యార్థులు ఏదేని సలహాలు, సూచనలు కోసం 7997994366, 9490969965 నంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.